Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు.

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Tuesday, 1-6-43 No. 51

# మిత్ర విమానదాడులు

## జర్మనీకి దెబ్బ తగులుతోందా!

అమెరికాప్రభుత్వ యుద్ధవార్తాప్రచురణాశాఖా డైరెక్టరు అను ఎల్మర్ డేవిసుగారు రేడియోలో గతవారం యుద్ధవిషయములను విమర్శిస్తూ యిట్లు ప్రసంగించిరి:—

### వాషింగటను సంప్రదింపులు

గత రెండువారాలనుండియు, అమెరికను సేనానులున్నూ బ్రిటిషుసేనానులున్నూ కలిసి అమెరికాలో వాషింగటను నగరంలో సంప్రతింపులు చేసిరి. అన్ని రంగములలోను ఇకముందు జరుగవలసిన యుద్ధకార్యక్రమమునుగూర్చి ఉభయులు సమీక్షించిరి. ఈవిషయం నిన్న ప్రెసిడెంటు రూజవెల్టుగారు ప్రకటించిరి. రూజవెల్టుగారి ప్రకటన చాలా క్లుప్తంగా సంగ్రహంగా ఉన్నదని జర్మనులు ఆక్షేపిస్తున్నారు. బహుశః మిత్రమండలి నిర్ణయించిన యుద్ధకార్యక్రమ విషయములన్నియు తెలిసికోవలెనని జర్మనులు కోరుతూ ఉండవచ్చును. అనియున్నియు వారికే ముందుముందు తెలియగలవు.

### ఆఫ్రికారంగాలలో యుద్ధం

రూజవెల్టుగారు చేసినప్రకటనలో "ఆఫ్రికారంగములలోను" అనేమాట ప్రయోగించారు. దానినిబట్టి చూస్తే ఆసియాఖండంలోనే, యూరోపుఖండంలోనకూడా మిత్రమండలి యుద్ధవ్యూహం సాగింపబడును. పైనా యుద్ధరంగ విషయములున్నూ, బర్మా యుద్ధరంగవిషయములున్నూ చర్చించగల ప్రతినిధులుగా వాషింగటను సమావేశానికి స్టిల్వెలు సేనానియున్నూ, వెన్నా సేనానియున్నూ వచ్చియుండిరి. చర్చిలు ప్రధాని చెప్పినట్లుగా, ఏ యుద్ధరంగంలో ముందుగా పోరాటం ప్రారంభించవలెననే జరూరు సమస్య ఇప్పుడేమియు యేర్పడుటలేదు. జపానువాళ్లు అమెరికామీదనూ, ఇంగ్లాండు మీదను యుద్ధం ప్రకటించిన మొట్టమొదటి రోజులలో అనగా పెరల్‌రేవుమీద జపానువారు దండెత్తినప్పుడు ఏర్పడినంత జరూరు పరిస్థితి ఇప్పుడు యేర్పడలేదు. కనుక, ఇటు అట్లాంటికుక్కు మహాసముద్రంలోను, ఇటు పసిఫిక్కుక్కు మహాసముద్రంలోను ఏకకాలమందే మిత్రమండలి విజృంభించవచ్చును. ఎక్కడ యెక్కువగా విజృంభించినప్పటికీ ప్రమాదంలేదు.

### అట్టూదీవి యుద్ధంలో అమెరికా నౌకానష్టం

అట్టూదీవిలో యీవారం విమానపోరాటమే ఎక్కువగా జరిగింది. అనటి జపాను సైనికులు చాలామంది క్రమేణ రూపుమాపబడుచున్నారు. అట్టూదీవిలో ఇప్పుడు పోరాటం జరుగుచున్న ప్రాంతమంతయు పర్వతములతో నిండియున్న ప్రదేశం. మంచుకు చొచ్చుకొనిపోవుటకు కష్టసాధ్యమైనది. మంచుగడ్డలలోను పొగమంచులోను మరింత కష్టసాధ్యమైన ప్రదేశమిది. ప్రస్తుతం జపానుసేన బహుపర్వతశిఖరప్రాంతమునకు తరిమివేయబడియున్నది. అక్కడక్కడ కొలదిగా జపానుసైనికులు జట్లుజట్లుగా మిగిలియున్నారు. ఈ అట్టూదీవిలోని జపానుసైన్యమును రక్షించుటకున్నూ ఈసైన్యానికి సహాయార్థంగా మరొకసైన్యాన్ని పంపుటకున్నూ జపాను ప్రభుత్వం సంకల్పించుకోలేదు. కాని యీ అట్టూయుద్ధంలో అమెరికావారికి నావలు సైనికులు చాలా నష్టమగుచున్నట్లుగా జపానువారు విపరీత ప్రచారం చేస్తున్నారు. నిజంగా లెక్కించి చూస్తే నిన్నటివరకు అమెరికను సైనికులలో 600 మందికి హాని కలిగెను. ఒక్క అమెరికను నావకైనా దెబ్బతగులుటగాని మునుగుటగాని సంభవించలేదు. జపానువారు తమ జలాంతర్గాములతోను, టార్పెడో విమానాలతోను అమెరికను నావలపై దెబ్బకొట్టుటకు ప్రయత్నములు చేసిరికాని, జపాను వారి విమానాలపన్నున్ను వారిజలాంతర్గాములపన్నున్ను మాత్రమే దెబ్బ తగిలెను.

### రష్యా యుద్ధం

రష్యాలో ఆక్కడక్కడ స్థానికగస్తీ సైనికబృందముల సంఘర్షణమాత్రమే కొంత జరిగెను. ఒకరి ఆచూకీ యింకొకరు మానుకుంటున్నారు ఈ పేసంగియందు రష్యాలో జర్మనులు దెబ్బకొట్టారు. తీవ్రంగానే దెబ్బకొట్టారు.

అనటి నిజసందర్భములను గమనిస్తే రష్యనులు కూడా సర్వసన్నాహములతోను దెబ్బకు కాచుకొనుటకు సిద్ధంగానే ఉన్నారు. యూరోపుఖండంలోని యితర ప్రాంతాలలో అనేకచోట్ల జర్మనుసేనలు కూడా మిత్రమండలి దెబ్బకు కాచుకొని యుండవలసిన అగత్య మేర్పడుచున్నది. అయినోపాఖండం మీదకు రావడం అమెరికనులకు సాధ్యంకాదనియు, వారు అమెరికా నుంచి వచ్చేత్రోవలోనే జర్మను జలాంతర్గాములు వారిని ఆక్షేపించి నాశనం చేయగలవనియు జర్మను ప్రజలకు తెలియజెప్పుచూ జర్మను ప్రభుత్వం ప్రచారం చేయుచుండెను. కాని యీవల ఉత్తరాఫ్రికాలో కలిగిన విజయమును బట్టిచూడగా జర్మను ప్రభుత్వ ప్రచారములో పసలేదని తేటతెల్లమగుచున్నది.

### జలాంతర్గాముల వల్ల జర్మనులు జయిస్తారా?

జలాంతర్గాముల పరస్పరవ్యవహార ప్రవీణులైన జర్మను ప్రముఖులొకరు యీ వారం ఒక జర్మను పత్రికలో యిట్లు వ్రాసెను.— 2 విధాలుగా జర్మనులు తమ జలాంతర్గాములను ప్రయోగించవలెను. శత్రువులయొక్క (అనగా మిత్రమండలి తాలూకు) నావలను ఎంత వీలైతే అన్ని నావలను ముంచివేస్తు ఉండాలి. అవిధంగా చేస్తే శత్రువులకు (అనగా మిత్రమండలికి) వినాశకాలం వస్తుంది లేదా వారినౌకా నిర్మాణం సాగకుండా చెయ్యాలి. మొదట చెప్పిన పద్ధతినే జర్మనులు అనుసరింప గోరుచున్నారని ఆవాక్యంవల్ల అర్థమగుచున్నది కాని ఆపని వారు చెయ్యలేకుండా ఉన్నారు. ఎందువల్లననగా జలాంతర్గాములవల్ల ముంచబడే నావల సంఖ్య తగ్గుతోంది.

ఆవిషయం జర్మనుప్రజలకు తెలియకుండా జర్మను అధికారులు కప్పిపుచ్చుటకు సాధ్యమగుటలేదు. కనుక మరొక ధైర్యవచనం జర్మను ప్రభుత్వం తమప్రజలకు చెప్పవలసి వచ్చుచున్నది అమెరికా ఇంగ్లండు మధ్య తిరిగే నావలకు అంగరక్షగా ముంచి యుద్ధనావలున్నూ చాలాదూరం వెంటనచ్చే మిత్రవిమానాలున్నూ బందోబస్తుగా యిప్పుడు ఏర్పాటు చేయబడినవి. అందువల్ల నావల ముంపు తగ్గింది. జర్మను జలాంతర్గాములు కూడా ఎక్కువగా ముంచివేయబడుచున్నవి.

### నౌకా నిర్మాణం—నౌకా నిర్మూలనం

మార్చినెలలో చాలానావలు ముంచబడినవి. కాని, అటువంటి ఘోరమైన మార్చిమాసంలో కూడా ముంచబడినవానికంటె నిర్మింపబడినవావల పరిమితి ఎక్కువగా ఉంది. ఏప్రెలుమాసంలోను మేనెలలోను ముంచబడిన వెరశి నౌకా ప్రమాణంకంటె మార్చినెలలో ఎక్కువముంచబడెను ఇంకా చెడ్డమాసాలు మున్ముందు రావని చెప్పజాలము. కాని గత 2 మాసాలలోను, శత్రు జలాంతర్గాములవల్లకలిగే నష్టం తగ్గుచున్నది. అందువల్ల జర్మను ప్రజలకు జర్మను అధికారులు తాము ఇంకోవిధంగా మన మిత్రమండలిని సాధింపగల్గుచున్నామని సమాధానం చెప్పకోవలసి వచ్చుచున్నది.

### విమానదాడులు

ఈవారం అంతా మిత్రవిమానదాడులు ఎక్కువగా జరిగినవి. సిసిలీలోను ఇటలీలోను గల శత్రువుల నౌకాశ్రయములమీదను జర్మనీలో పెద్ద ఫ్యాక్టరీలు గల పట్టణాలమీదను మిత్రవిమానాలు బాంబులు వేసెను. ఇటలీతాలూకు నౌకాశ్రయములను విమానాశ్రయములను బాంబులవర్షంతో ధ్వంసం చేయుటవల్ల మధ్యధరాసముద్రమార్గం నిరుపద్రవకరంగా ఉండగలదు దూరప్రాచ్యానికి యీ దగ్గర మార్గంగుండా మిత్రమండలి నావలు సులభంగా పోగలవు- ఆ దగ్గర మార్గంగుండా యుద్ధసామగ్రులను చేర్చుటవల్ల మరొకచోట పెద్దయుద్ధమును మిత్రమండలి సాధింపగలదు. జర్మనీలోని డార్మండు నగరం మీద దమ్మాయిలు దార్చు నగరంమీదను యీవారం చాలా బాంబులు వేయబడెను. ఇంతకుముందు రూరుపరగణాలోని యంత్రాగారములకు చాలా నష్టం కలుగజేయబడెను. రూరుపరగణాలోని ఫ్యాక్టరీలను అక్కడినుంచి మరొకప్రాంతానికి మార్చుటకు సాధ్యంకాదు. ఈ విధంగా జర్మనీలోని పెద్ద యుద్ధపరిశ్రమ లన్నింటిని యీ విమానదాడులవల్ల విధ్వంసము చేయగల్గుచున్నాము.

ఇప్పుడు అమెరికను విమానాలున్నూ బ్రిటిషు విమానాలున్నూ ఎంత భారీ ప్రమాణంలో జర్మనీ మీద విమానదాడులను సాగించుచున్నవో, అటువంటి భారీ ప్రమాణంలో దీర్ఘకాలం విమానదాడి సాగింపబడే యెడల జర్మనీయొక్క యుద్ధావసర యంత్రాగారములన్నియు నాశనంకాగలవు. జర్మనీ శిథిలంకాగలదు జర్మను ప్రజలు ఆత్మస్థైర్యమును గోల్పోగలరు.

### జర్మనీకి దెబ్బతగులుతోంది

ఈ విమానదాడులవల్ల జర్మనీకి బాగా దెబ్బతగులుచున్నదనుటకు చాలా సూచనలు కన్పిస్తున్నాయి.

ఈ విమానదాడులను గర్హిస్తూ దూషిస్తూ స్పెయినులోని ఫాసిస్టు పత్రికలు గగ్గోలు చేయుచున్నది. సాధారణ పౌరజనం మీద బాంబులు వేయ్యడం క్రూరకార్యమని ఆ పత్రికలు వ్రాసెను. కాని జర్మనులు యీ విధంగా యితరరాజ్యాల మీద బాంబులు వేసినప్పుడు యీ ఫాసిస్టు పత్రికలు నోరెత్తలేదు. స్పెయినులో మతకలహము జరిగినప్పుడు జర్మను వైమానికులు స్పెయినులోని ప్రజలమీదనే

(3 వ పేజీ చూడుము)

# ఫెడరలుకోర్టులో తాల్పడే కేసు

## బొంబాయి హైకోర్టు రెఫరెన్సుపై తీర్పు

### ఏప్రిలు 22 వ తేది నిర్ణయం ఖాయపరుపబడెను

న్యూఢిల్లీ, మే 31:—

బొంబాయి హైకోర్టువారు గావించిన 'రిఫరెన్సు'పై ఫెడరల్ కోర్టువారు నేడు ఉత్తరువు గావించుచు, తాము ప్రస్తుతము చేయు నిర్ణయము ఏప్రిల్ 22 వ తేదీ నిర్ణయముగా నుండక తప్పదనియు, ఇండియా ఆక్టు 290 సెక్షను ననుసరించి, తమ ఉత్తరువు పూర్వనిర్ణయము కంటె అన్యముగా నుండజాలదనియు తెలిపిరి. అన్ని కేసులలోను, ముఖ్యముగా హెబియస్ కార్పస్ దరఖాస్తులలో తుది నిర్ణయము గావించు అధికారము హైకోర్టువారిదనియు, ఈ కారణముచేత ఫెడరల్ కోర్టువారు చెప్పినదాని ననుసరించి, బొంబాయి హైకోర్టువారు తీర్పుచెప్పవలెనని తెలుపుచు, కేసుకు సంబంధించిన రికార్డులను బొంబాయి హైకోర్టుకు తిరిగి పంపవలెనని కోర్టువారు ఉత్తరవు గావించిరి. కోర్టువారు నేడు గావించిన ఉత్తరువుకు న్యా॥ రౌలెండు సమ్మతి నొసంగెను.

సర్ బి. ఎల్. మిత్తరుగారి వాదములు

నేడు ఉదయము కేసు విచారణకు వచ్చినప్పుడు, భారతదేశ అడ్వొకేటు జనరలగు సర్ బి. ఎల్. మిత్తరుగారు బొంబాయి ప్రభుత్వపక్షమున వాదించుచు కోర్టువారు తీర్పు చెప్పిన తరువాత గావింపబడిన ఆర్డినెన్సుల విషయమై ప్రస్తావించి, తీర్పుద్వారా ముద్దాయిని విడుదలచేయుటకవసరమగుచున్నదనియు, ఆర్డినెన్సుద్వారా విడుదలచేయు అవసరము లేకపోవుచున్నదనియు చెప్పెను 'ఇట్టిసంఘర్షణ యేర్పడుటచేత, క్రొత్త ఆర్డినెన్సులను పరిగణించి, ఈ వ్యవహారమంతయు పెండింగు గానున్నట్లు తలపవలెను. ఇట్లుగాక, ఏప్రిల్ 22 తేది నిర్ణయమునే కోర్టువారు ఖాయముచేయుచో ప్రీవీ కౌన్సిలుకు అపీలుచేయుటకు దరఖాస్తు పెట్టవలెనని ప్రభుత్వమువారు నాకు ఉత్తరువు గావించిరి' అని మిత్తరుగారు చెప్పిరి.

ప్రధాన న్యాయమూర్తి : తమకు తెలియని విషయములను తెలియజెప్పవలెననియు, మేము గావించు ఉత్తరువును సరియైనభావములో తెలుపవలెననియు బొంబయి హైకోర్టువారు ప్రార్థించిరి. ఇదివరకు మేము గావించియుండిన ఉత్తరువు నాధారము చేసికొని యేమేమిట్లు చేయగలము.

సర్ మిత్తర్:— ఇంత మాత్రమే గాదు. తన్ను విడుదలచేసి, కోర్టు యెదుట హాజరుపెట్టవలసినదని అపీలు దారుడు కోరుచున్నాడు. అతను యే చట్టము క్రింద అరెస్టు చేయబడెనో ఆ చట్టము చెల్లనిదో, అతని విడుదలచేసి, కోర్టులో విచారింపవలసియున్నది. ఫెడరల్ కోర్టు తీర్పు ద్వారా అతను విడుదల యగును.

ప్రధాన న్యాయమూర్తి:- కోర్టువారి తీర్పు ద్వారా 26 వ డి ఫెన్సు ఆఫ్ ఇండియా రూలుపై నాధారపడు వాదములన్నియు నిరాకరింప బడినవనుగ.

సర్ జఫరుల్లా : మొదట మేము చేసిన ఉత్తరువే సరియైనదనియు, సరియైన భావములో నున్నదనియు మేము నిర్ణయించుచూ యున్నాము?

మిత్తరుగారు:— ఇండియా ఆక్టు 209 సెక్షనును ఫెడరలుకోర్టువారు అంగీకరించి ఇప్పుడేమి చేయవలెనో, బొంబాయి హైకోర్టువారు గావించిన ఉత్తరవునకు బదులు ఎట్టి ఉత్తరువు గావింపవలెనో ప్రకటింపవలెనని బొంబాయి హైకోర్టువారు కోరుచున్నారు.

చిరాకు కలిగించు భాగము

సర్ జఫరుల్లా : అనగా తమకు తెలియని విషయములను వారు తెలిసికొన గోరుచున్నారన్నమాట.

సర్ మిత్తరు: అది ఉత్తరువులో చిరాకు కలించుటకు కారణమగు భాగమైయున్నది.

ప్రధానన్యాయమూర్తి: అది చిరాకు కలించిన దంతమాత్రము కాదు.

సర్ జఫరుల్లా: ఇదివరకు గావించిన నిర్ణయము ననుసరించి, ఉత్తరువు గావించుట తప్పనేడు మేము చేయదగిన దేమియు లేదు మేము నిర్ణయము గావింపగలవారము మాత్రమే గాని, దానిని అర్థము నరికొను జ్ఞానమును ప్రసాదింపగల వారము కాము. (నవ్వు)

న్యా॥ రౌలెండు : ఎట్టిఉపద్రవము కలుగునని తలచుటచేత, ప్రీవీకౌన్సిలుకు అపీలు చేయదలచుచున్నారు.

సర్ మిత్తరు : ఫెడరల్‌కోర్టు తీర్పు, డిఫెన్సు ఆక్టువందలి 3 సెక్షను (1) సబ్‌సెక్షనువందలి మాటలను సరకుకొనకపోయెను. దేశరక్షణ కవసరమగు నిబంధనలు చేయుటకు సదరు సెక్షను అధికారమొసంగుచున్నది. ఫెడరల్‌కోర్టు తీర్పు ఈ అధికారమునకు భంగము కలిగించుచున్నది.

సర్ జఫరుల్లా: నిబంధనలలో డిటెన్షను వంటి నిశ్చితమగు విషయములకు ఏర్పాటుండి, డిటెయిను చేయుటకు అనేక పరిమితులు మరతులునున్నప్పుడు మీ సామాన్యాధికారములనుపయోగించి, ఆ పరిమితులకు ఘర్షణలను త్రోసివేయుట వల్లగాదు. అట్లు చేయుచో శాసనసభను మీరు గౌరవించిన వారుకారు.

సర్ జఫరుల్లా: మేము తీర్పు చెప్పిన తరువాత జారీచేయబడిన ఆర్డినెన్సును సరకుగానని చో ప్రీవీకౌన్సిలుకు అపీలు చేయ ననుమతి కోరెదమని మీరు చెప్పితిరి గదా! క్రొత్త ఆర్డినెన్సు విషయమై మీరు చెప్పనదానిని కోరువారు అంగీకరించుచో మీరు చేర్కొన్న ఉపద్రవములు సంభవింపవని మీ ఉద్దేశ్యమా?

సర్ మిత్తరు:— కొన్ని ముఖ్య విషయములనే గూర్చి నేను ప్రస్తావించితిని. ఈ ముఖ్యవిషయములం యితరకేసుల సందర్భమునగూడ ఉత్పన్నము కావచ్చును. వానిపై ప్రీవీకౌన్సిలు నిర్ణయము తెలిసికొను అవకాశము ప్రభుత్వమువారికుండును.

తీర్పు

ఫెడరల్‌కోర్టువారు ఈక్రింది విధముగా తీర్పు చెప్పిరి:—

న్యాయశాస్త్రానుసారము ఈ కేసును బొంబాయి హైకోర్టువారు మా యభిప్రాయమునకై పంపలేదు. ఏప్రెలు 22 వ తేదీ ఉత్తరువు అర్థమును స్పష్టముగా తెలిసికొనుటకు మాత్రము పంపిరి. ఏప్రిల్ 22 తేదీ ఉత్తరువు నాధారము చేసికొని మే మేమీ విషయములను స్పష్టము చేయగలము.

ఈ ఉత్తరవును బొంబాయిహైకోర్టువారు అర్థముచేసికొనుట కష్టమని మేము తలచియుండలేదు. కేసులో నెట్టితుది నిర్ణయముగా వింపవలెనో గూడ కోర్టువారు తెలిపియుండలేదు. ఆసమయమున అట్టి ఉత్తరువుచేయ వీలులేకపోయెను.

క్రిందికోర్టులో ఉత్పన్నము కానట్టియు, నిర్ణయింపబడనట్టియు, అపీలులో గూడ ఉత్పన్నముకానట్టి విషయములపై కోర్టువారు నిర్ణయము గావించిరనియు, ఇందువల్ల ఈకోర్టు గావించినన్యాయమునకు వ్యతిరేకముగా కారణములు చెప్ప వీలులేకపోయెననియు, ఈకోర్టువారు చెప్పినకారణములు మమకు నచ్చలేదనియు బొంబాయి హైకోర్టు ప్రధానన్యాయమూర్తి తెలుపుచున్నాడు. ఇదివరకు చేసిన నిర్ణయమును కోర్టువారు మార్చుకొన వీలులేదు. బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చెప్పినది ఈ కోర్టు నుద్దేశించి యుండదనుట స్పష్టము. ప్రీవీకౌన్సిలుకు అపీలు చేయు విషయములో కలగు యిబ్బందులను గూడ ఆయన తెలిపియున్నారు. కాని ఆ విషయము అపీలుకై దరఖాస్తు వచ్చినప్పుడు విచారింపబడును.

వాదము జరుగుచుండగా ఈ కోర్టువారు క్రొత్త విషయ

(2 వ పేజీ చూడుడు)

## స్పెషలుకోర్టులఆర్డినెన్సు

### ఫెడరలు కోర్టులో విచారణ ఆవుదలకై విజ్ఞప్తి

### న్యాయమూర్తులు నిరాకరించిరి

న్యూఢిల్లీ, మే 31:—

స్పెషల్‌కోర్టు ఆర్డినెన్సు చెల్లునా చెల్లదాయను విషయమై ప్రీవీకౌన్సిలులో పెండింగానున్న చాలా అపీళ్లపై నిర్ణయము జరుగువరకు కేసు హియరింగు ఆపియుంచవలెనని బెంగాల్ ప్రభుత్వ న్యాయవాదియగు ఎస్. బెనర్జీగారు నేడు ఫెడరల్‌కోర్టువారికి దరఖాస్తుపెట్టిరి.

ఇట్టి దరఖాస్తుకు న్యాయమూర్తులు ఆగ్రహము వెలిబుచ్చిరి.

బెంగాలుప్రభుత్వ న్యాయవాది కోరిక

బెనర్జీగారిట్లు చెప్పిరి:—

ఆర్డినెన్సు సందర్భమున ప్రీవీకౌన్సిలుకు అపీలుచేయుటకు అనుమతికోరుచు చాలా దరఖాస్తులు వచ్చెననియు అపీళ్లు జూనులో విచారింపబడుననియు, ఇండియా మంత్రి తంతిద్వారా నాకు తెలిపెను. ఫెడరల్‌కోర్టు ఒకవిధముగాను, ప్రీవీకౌన్సిలు మరియొక విధముగాను తీర్పుచెప్పచో తికమక లేర్పడును. ఈ కారణముచేత కోర్టువారు నిర్ణయమును ఆపియుంచవలెనని కోరుచున్నాను.

న్యా॥ సర్. జఫరుల్లా : ఈ సమయమున యిట్టి దరఖాస్తుపెట్టుట కోర్టువారికి అవమానకరము. ఇండియామంత్రి తంతిని కోర్టువారికి చూపుట కవసరము.

బెనర్జీ : తంతిలో యితరవిషయములు గూడ నుండుటచేత వెంటనే దానిని కోర్టువారికి చూపుట కష్టము.

సర్. జఫరుల్లా : ఇందువలన స్థితిగతులు మరింత అధ్వాన్నమగుచున్నవి. కోర్టువారికి చూపజాలనిపత్రమును ఆధారముచేసికొని దరఖాస్తుపెట్టుట అర్థముకాదని న్యాయవాది! తెలిసియుండవలసినది.

న్యా॥ రౌలెండు: నాలుగురోజులు విచారణ జరిగిన తరువాత హియరింగు నాపియుంచవలెనని కోరుట ఆశ్చర్యము కలిగించుచున్నది.

దరఖాస్తు నిరాకరణ

దరఖాస్తును కొట్టివేయుచు కోర్టువారు ఈ క్రింది విధముగా చెప్పిరి:—

ప్రభుత్వముగారు స్పెషలు ఆర్డినెన్సు ప్రకారము గానని చో ప్రీవీకౌన్సిలుకు అపీలు చేయ ననుమతి కోరెదమని మీరు చెప్పితిరి గదా! క్రొత్త ఆర్డినెన్సు విషయమై మీరు చెప్పనదానిని కోరువారు అంగీకరించుచో మీరు చేర్కొన్న ఉపద్రవములు సంభవింపవని మీ ఉద్దేశ్యమా?

సర్ మిత్తరు:— కొన్ని ముఖ్య విషయములనే గూర్చి నేను ప్రస్తావించితిని. ఈ ముఖ్యవిషయములం యితరకేసుల సందర్భమునగూడ ఉత్పన్నము కావచ్చును. వానిపై ప్రీవీకౌన్సిలు నిర్ణయము తెలిసికొను అవకాశము ప్రభుత్వమువారికుండును.

తీర్పు

ఫెడరల్‌కోర్టువారు ఈక్రింది విధముగా తీర్పు చెప్పిరి:—

న్యాయశాస్త్రానుసారము ఈ కేసును బొంబాయి హైకోర్టువారు మా యభిప్రాయమునకై పంపలేదు. ఏప్రెలు 22 వ తేదీ ఉత్తరువు అర్థమును స్పష్టముగా తెలిసికొనుటకు మాత్రము పంపిరి. ఏప్రిల్ 22 తేదీ ఉత్తరువు నాధారము చేసికొని మే మేమీ విషయములను స్పష్టము చేయగలము.

ఈ ఉత్తరవును బొంబాయిహైకోర్టువారు అర్థముచేసికొనుట కష్టమని మేము తలచియుండలేదు. కేసులో నెట్టితుది నిర్ణయముగా వింపవలెనో గూడ కోర్టువారు తెలిపియుండలేదు. ఆసమయమున అట్టి ఉత్తరువుచేయ వీలులేకపోయెను.

క్రిందికోర్టులో ఉత్పన్నము కానట్టియు, నిర్ణయింపబడనట్టియు, అపీలులో గూడ ఉత్పన్నముకానట్టి విషయములపై కోర్టువారు నిర్ణయము గావించిరనియు, ఇందువల్ల ఈకోర్టు గావించినన్యాయమునకు వ్యతిరేకముగా కారణములు చెప్ప వీలులేకపోయెననియు, ఈకోర్టువారు చెప్పినకారణములు మమకు నచ్చలేదనియు బొంబాయి హైకోర్టు ప్రధానన్యాయమూర్తి తెలుపుచున్నాడు. ఇదివరకు చేసిన నిర్ణయమును కోర్టువారు మార్చుకొన వీలులేదు. బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చెప్పినది ఈ కోర్టు నుద్దేశించి యుండదనుట స్పష్టము. ప్రీవీకౌన్సిలుకు అపీలు చేయు విషయములో కలగు యిబ్బందులను గూడ ఆయన తెలిపియున్నారు. కాని ఆ విషయము అపీలుకై దరఖాస్తు వచ్చినప్పుడు విచారింపబడును.

వాదము జరుగుచుండగా ఈ కోర్టువారు క్రొత్త విషయ

(2 వ పేజీ చూడుడు)

# నేపిల్సు విధ్వంసనము

## ఇటలీపై విమానదాడులు

లండన, మే 31:—

మిత్రప్రకటన:—

"దక్షిణ ఇటలీలో నేపిల్సు పట్టణముపైగూడ అమెరికను ఆకాశదుర్గ విమానములు దెబ్బతీసెను. విమానములు తయారగు ఫ్యాక్టరీకిని, ప్రక్కననున్న విమానాశ్రయమునకును బాంబులవల్ల తీవ్రమగు నష్టము కలిగెను. పెట్రోలు నిలువకు దెబ్బతగిలి మంటలు వెళ్లగ్రక్కెను."

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వివరణము:

"నేపిల్సులో విమానముల ఫ్యాక్టరీని, విమానములవాసస్థాన మగువిమానాశ్రయమును రేవును రైల్వేప్రదేశమును అమెరికను వైమానికులు ముఖ్యలక్ష్యములుగా పెట్టుకొనిరి

శత్రు విమానములతో పోరు

ఇటీవల శత్రువైమానికులు ఎదిరించుట అరుదై పోయెను కాని నిన్న నేపిల్సులో సుమారు 50 శత్రువిమానములు కాపాడిపిన్నో విమానాశ్రయముపైకి వచ్చిన అమెరికను విమానముల నెదిరించెను.

10 శత్రువిమానముల నష్టము

ఆ పోరాటములో 10 శత్రు విమానములు నాశనమైనవి. ఇదికాక ఈ విమానాశ్రయములో నుండినశత్రువిమానములు కొన్ని నాశనమైనవి. ఈవిమానాశ్రయము చాలా ప్రఖ్యాతమైనది.

నేపిల్సువద్దగల పొమిట్లియానో విమానాశ్రయముకూడ నాశనమయ్యెను. సైన్యములను సైనికులను తీసకవేయు గ్లైడరు విమానము లిక్కడనుండెను. వాటిలో అనేకము రూపు లేకుండపోయినవి. అడ్డమువచ్చి కయ్యమునకు సిద్ధపడిన 8 శత్రువిమానములలో ఒకటి ఇక్కడ కూలినది. నేపిల్సురేవులో రెండు శత్రునావలకు దెబ్బతగిలెను."

జర్మనీ పెట్రోలు విధ్వంసం

లండను, మే 31:—

కృత్రిమపద్ధతులమీద సింతటిక్ పెట్రోలు అను పెట్రోలును ఏటా లక్షటన్నులు తయారుచేయు టెక్సాస్ ఎ. జి. ఫ్యాక్టరీలు జర్మనీలో దూర ప్రదేశములో ఇటీవల బ్రిటిషువిమానములు ప్రయోగించిన బాంబులవల్ల బలమైన దెబ్బతిన్నవి. ఈ ఫ్యాక్టరీలు న్యూస్ బర్గుకు 6 మైళ్ల దూరమున వైర్ క్రేడ్రేసులో కలవు. చాలా రోజుల వరకు ఇవి పనిచేయజాలవు జర్మనీ ఇటలీలకుగల పెట్రోలులో నాలుగవవంతు ఈ సింతటిక్ పెట్రోలే. జర్మనీకి పెట్రోలు చాలక అవస్థపడుచున్న ఈసమయమున ఈ ఫ్యాక్టరీల నాశనము అకస్మాత్తుగను ఎంత అధికపరచునో సులభముగానే ఊహించవచ్చును.

## జిరో-గాలీసేనానుల సమావేశము

### క్రొత్త ఛైంచి పరిపాలకవర్గం

లండను, మే 31:—

జిరో - గాలీసేనానులు నేడు కలిసి సంప్రతించిరని ఆల్జీర్సు రేడియో ప్రకటించింది. 8 గంటల కాలం మాట్లాడిరి. సంభాషించిన విషయం వివరములు తెలియలేదు

గాలీసేనాని ముందు సభామందిరము విడిచి బసకు వెళ్లెను. కార్డ్రాసేనానియున్నూ మాసెటుగారు మాస్కీగారు ఫిలిప్సుగారు చర్చలు ఇంకా చేస్తున్నారు.

క్రొత్త కార్యవర్గం

క్రొత్త ఛైంచి పరిపాలక కార్యవర్గంలో గిడాసేనాని తన తాలూకు ప్రతినిధులుగా జనరలు జాజ్లెకుగారిని, జాజ్లెకు నూసెటుగారిని నియమించెను. క్రొత్త కార్యవర్గంలో కార్డ్రాసేనాని కూడా నియమింపబడెనని, మొరాక్కో రేడియోలో ప్రకటింపబడెను.

ఆల్జీర్సులోని బ్రిటిషు రాయబారియగు హెరాల్డు మాక్మిలనుగారున్నూ అచటి అమెరికను రాయబారియగు రాబర్టు మర్ఫీగారున్నూ రేపుదయం గాలీసేనానిని సందర్శించి మాట్లాడెదరు. క్రొత్త కార్యవర్గములో అభిప్రాయ భేదాలున్నమాట వాస్తవంకాదు. క్రొత్త కార్యవర్గం తిరిగి నేటి సాయంకాలం సమావేశమై 2 గంటలు చర్చలు జరిపెను.

అమెరికాకు దూతను పంపదలంచుట

గాలీసేనానియున్నూ గిరాసేనానియున్నూ తమతాలూకు ప్రతినిధిగా పెసెటరు మారో సెల్లిగారిని అమెరికాకు పంపుటకు నిశ్చయించిరి. ఛైంచి యుద్ధవైదీల గూర్చి కొన్ని వ్యవహార విషయములను అమెరికా ప్రభుత్వంతో మాట్లాడుటకై పంపదలంచిరి.

## అ. భా. కమ్యూనిస్టు కాంగ్రెస్

బొంబాయి, జూను 1:—

కమ్యూనిస్టుపార్టీ మహాసభ నేడు ముగియుటకుపూర్వ మీ క్రింది కార్యవర్గము ఎన్నుకొనబడెను. 1. పి. సి. జోషి (జనరలు కార్యదర్శి) 2. జి. అధికారి 3. బి.టి. రణదివె, 4. ఎ. కె. టోప్, 5. ఎస్.వి. ఘాటె, 6. ఆర్.డి. భరద్వాజ్, 7. ఎస్.జి. సర్దేశాయి, 8. ఎస్.ఎ. డాంగే, 9. ఎస్.కె. కృష్ణన్, 10. పి. సుందరయ్య, 11. నంబూద్రిపాడ్, 12. సోమనాథలాహిరి, 13. డి. ఎస్. వైద్య, 14. విశ్వనాథముఖర్జి 15. సర్దార్ జహీర్, 16. రనేన్ సేన్, 17. బేనిసెన్, 18. ఇకలీసింగ్, 19. ఎస్. ఎస్. బాట్లీవాలా, 20. అరుణబోస్, 21. మ. రిత్వీ, 22. మోహన్ కుమారమంగళంగార్లు.

## నూలు, బట్టల కంట్రోలు విధానం

బొంబయి, జూన్ 1:—

బట్టలు, నూలు ఉత్పత్తి నియమము, ప్రభుత్వం సరసమని తలచిన ధరకు ఉత్పత్తి పడిపోతే కొనటం, రూ॥ 5రి0/- చేటున ప్రత్తిని సేకరించటం, బట్ట, నూలు నిలవ చెయ్యకుండా చెయ్యటం నూలు, బట్టల పుత్పత్తిని పెంచటానికి ధరల రెగ్యులేట్ చెయ్యటానికి భారత ప్రభుత్వం అవలంబించే విధానమని తెలస్తోంది. ఇది బ్రిటిషు ఇండియాలోనూ సంస్థానాలలోనూ, గూడ అమలు జరుపబడుతుంది.

ఇందువల్ల విపరీతంగా పెరిగిపోయిన నూలు బట్టల ధరలు తగ్గులోకి రావచ్చునని భారత ప్రభుత్వ కార్యదర్శి హైదరీగారు నూలుపరిశ్రమదారుల సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

# జూన్ నెలలోనే ఐరోపా దండయాత్ర

న్యూయార్కు, మే 31:—

"ఈ జూన్ నెలలోనే ఐరోపాపై ఆంగ్లో-అమెరికను సేనల దండయాత్ర ప్రారంభమగును" అని నేడు న్యూయార్కు పైమ్సుపత్రిక వ్రాయుచు "ఈ దండయాత్రకు పట్టుకొలమువిూద దండయాత్రయం దేర్పడు జయాపజయములమీద, ఈసంగ్రామపు అంతిమఫలితము ఆధారపడివుంటుంది"అని ప్రకటించెను.

ఒక్క అమెరికాలోనే గాకుండా, ఇంగ్లండులోనూ అక్షరాజ్యాలలోను గూడ అందరూ ఈ జూన్ నెల "దండయాత్రారంభమాసము"గ పేర్కొనుచున్నారు.

ఈ దండయాత్ర కుద్దేశింపబడిన బ్రహ్మాండమగు ఆంగ్లో - అమెరికను నౌకాదళము సంసిద్ధముగ నిలచియున్నదని స్వీడన్ దేశపు పత్రికలు వ్రాయుచున్నవి.

ఆంగ్లో అమెరికనుసేనలు, మొదటి పాంటెల్లా దీవియందు దిగనున్నవని ఇటాలియనులు కొనుచున్నార

వై. ఎం. సి. ఎ. రెస్టారెంటు ఎస్ప్లనేడ్
హాయిగా నుండు - పుష్టికరమైన -
వెజిటేరియన్ భోజనం—ఫలాహారము సాయంత్రం భోజనం - టిఫిన్లు, అల్పాహారము - ఐస్ క్రీం వస్తువులు, మరియు నిపుణులైన వంటవాళ్లచే నడుపబడిన, పరిశుభ్రమైన ఇండియన్ స్టైల్ భోజనము, ఆధునిక పద్ధతిలో వడ్డింపబడును.

రితు - దేని
ఏ కారణంవల్లగాని నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 6 గంటలలో తిరిగి చేకూరుస్తుంది. కూ. 2/- వంతెనవినోదం—"ఉదయిని" విరసాయకరమైనది. శాస్త్రవినోదానికి కూ. 3/8. తాత్కాలికం కూ. 2/- వి. పి. అ. 11 అధికం. బాబులు ఇంక్షులో వ్రాయండి. బదేశాలఆర్డర్లకు వి. పి. ఖ. సంపజలేదు.
Kaviraj S. K. Chakravorty, F.D.S.
(M. A.) Sirajgunj, Bengal.

SARMA'S Bharata Natya Troop.
కళ్యాణ మహోత్సవములలోనూ శుభ కార్యములలోనూ వినోద సంవర్ధనములలోనూ
భరతనాట్యము
మీ అభిమాన నర్తకులైన
శ్రీ వేదాంతం జగన్నాథశర్మగారిని
ఆహ్వానించి — ఆదరించండి — ఆదరించండి.
వివరములకు:—ముదుంబై శ్రీరామాచార్యులు,
సేనేటరు అండ్ అర్థనైజరు,
ట్రయినింగు కాలేజీవద్ద, రాజమండ్రి.

మారిస్, ప్లిమత్, డాడ్జికారు యజమానులకు డాడ్జి, ఫార్గో ట్రక్కులు, బస్సులను నడుపు వారికి మంచితరుణం.
పై బళ్లకు అసలైన స్పేర్ పార్టులను, వెంటనే సప్లయి చేయగలము మీకు కావలసిన సామానుల లిస్టు, ఇంజను, సీరియల్ నెంబరు, మోడలు, యే సంవత్సరంలో చేయబడినది వగైరా వివరాలతో తెలుపుకొనగోరెదము.
అడిసన్ అండ్ కో., లిమిటెడ్.
మద్రాసు — బెంగుళూరు.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని
తెల్ల బట్ట, నడుమునొప్పి,
ఋతు సంబంధ
వ్యాధులను
తప్పక
పోగొట్టి
ఫిభ్రయ సంధూరము
మంచి
బలమును
కలుగచేయును
శ్రీ కృష్ణ
ఆయుర్వేదఫార్మసీ,
ఏలూరు.

ఉచితము
నెలకు రూ. 775/-లు గణించుకోండి
నెలకు రూ. 775/- లు గణించుకోవాలనే కుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి 6 తులాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగా నూలు, ఒకజత చెవిపోగులు, కొత్తమోస్తరు ఉంగరాలు రెండు శాంపిలుగా పంపబడును
ఉపదేశం:—ఆదరణాలు, ఏజన్సీమర్యాదలు గల క్యాటలాగు ఉచితం. నేడే వ్రాసుకోండి. A/2-85
THE ALLIED TRADERS,
(A. P.) P. B. 261, Lahore.

సిఫిలినో
ఎటువంటి మేహవ్యాధికైనను తప్పక పని చేయును. అది చెడురక్తాన్ని శుభ్రపరచి క్రొత్తనెత్తురుపట్టించును. ఖరీదు రు. 2-4-0 వి. పి. 0-12-0.
విగోరాల్
కోల్పోయిన జీవశక్తి, జ్ఞాపకశక్తి, బలాన్ని చేకూర్చుతుంది. ఇంద్రియ స్కలనాన్ని నిలిపివేస్తుంది. ఖరీదు రు. 2-10-0 వి. పి అణాలు 12.
HIMALAYAN RESEARCH LABORATORY,
SIRAJGUNJ - BENGAL.

కురుపులు,
మొటిమలు,
వ్రణాలకు అమోఘమయిన యీ ద్రవౌషధాన్ని వాడి చూడండి.
మీ కెమిస్టులవద్దను బజారులో దొరుకును.
D.D.D. PRESCRIPTION
డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

సవామేహం, మేహ పొడలకు
పాలసుగంధితైలం
సవామేహము, మేహ పొడలు, మచ్చలు చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో వజ్రాయుధం.
20 తులి డబ్బి రు 1-8-0. వి. పి. రు 0 7-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా

## గంటలపంచాంగం

స్వభాను సం॥ వైశాఖ బ॥ అమా॥
1943 సం॥ జూన్ 2 బుధవారం
బు॥ అమా తె 4-6 కృత్తి ఉ 12-23 వర్జ్య తె 5-19 కు.

స్వభాను సం॥ జ్యేష్ఠ
శు॥ ప్రథమ జూన్ 3 గురువారం
సం॥ ప్ర తె 5-10 రోహిణి 1-45 శేష వర్జ్య ఉ 7-0 కు.

# ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ వైశాఖ బ॥ చతుర్థశి
మంగళవారము

## బియ్యం-ప్రజల అవస్థలు

ఈరాష్ట్రమున పట్టణములందున పల్లెలందును గూడ ఆహారధాన్యములసమస్య రానురాను క్లిష్టమగచున్నది. గతవార మీపట్టణమున, బజారునందు బియ్యము లభింపక, ప్రజలు పడిన అవస్థ లింతింతగాదు. వర్తకులవద్ద సరకు లేకపోవుటచేతనుదకు ప్రభుత్వమువారు కొని నిలవయుంచిన సరకును కొంత విడుదల జేయవలసివచ్చెను. ఇది యైనను తాత్కాలికముగ "ఆపదను గడబెట్టెనే" గాని, అసలు చిక్కులను కిర్చలేదు. సామాన్యముగ ఏ పట్టణమునందలి మధ్యతరగతి ప్రజలు, మాసారంభమున నెలకు కావలసిన సరకు సంతను కొనుయుంచుకొనెదరు. మాసాంత్యమగ గతవారముననే పరిస్థితు లటుండ, ఈ వార మెటు లుండునో యని ప్రజలు ఆందోళన పడుచుండిరి. రాజధానీనగరమునందే యిటులుండ ఇక జిల్లాలయందలి స్థితి వేరుగ చెప్ప నక్కరలేదు. రాయలసీమయందలి ప్రజలు ఆహారధాన్యములకు పడుచున్న అవస్థ లంద రెరింగినవే. గుంటూరువంటి ప్రదేశమునందుగూడ బియ్యము రూపాయికి మూడుశేర్లవంతున విక్రయింపబడుచున్నది. ఈధరల నిచ్చుకొనజాలక పేదలును, మధ్యతరగతి ప్రజలును గూడ అలమటించిపోవుచున్నారు. ఈరాష్ట్రమున, బియ్యపు ఉత్పత్తికి ప్రధానకేంద్రములగు డెల్టాప్రాంతములపంటలు ముగిసి అయిదునెలలైనను పూర్తిగ గాలేదు. క్రొత్త పంటలు వచ్చుటకు ఇంకను ఏడు మాసములు గడువవలసి యున్నది. పరిస్థితు లిపుడే ఇటులున్నచో ముందుముం దెటులుండునో యూహించుకొనవచ్చును.

మదరాసు గవర్నరుగారు మొన్న కోటగిరియందు ప్రసంగించుచు, ఆహారధాన్యముల క్లిష్టస్థితిని తామును, తమ ప్రభుత్వమును పూర్తిగ గమనించుచునే యుండి మని ప్రకటించిరి. కాని ఈసమస్యను తా మెటుల నెదుర్కొనదలచిరో మాత్రము దెలుపలేదు; గవర్నరుగారి సందర్భమున - (1) బర్మా శత్రువశ మగుటయు (2) వర్తకులే గాక ఇతర వ్యక్తులుగూడ ధాన్యాదులను కిస్తారముగ గొని దాచిపెట్టుటయును - ఈ క్లిష్టస్థితికి ప్రధానకారణము లని వెల్లడించిరి. ఇట్లనుటలో ప్రజల కష్టముల నివారించుటకు అధికారులు తమ శక్తికొలది ప్రయత్నించుచుండిరనియు, కాని, వారి కతీత మగు కారణములచే వారి ప్రయత్నములు పూర్తిగ ఫలనంతము లగుటలేదనియు దెలుపుట గవర్నరుగారి యుద్దేశమైయుండును. వీనిలో మొదటికారణం రాష్ట్రీయప్రభుత్వమునకు అతీతమైన దను విషయము నిజమే. మిత్రసేనలు జపానునోడించి తిరిగి ఆదేశముల నాక్రమించుకొనినగాని బర్మాపై నాశపెట్టుకొనుటకు వీలు లేదు. కాని, సంగ్రామము ముగిసి, బర్మాతో తిరిగి వాణిజ్యసంబంధము లేర్పడినను గూడ— బియ్యముకొర కాదేశముపై నాధారపడు టెంతవర కుచితము అను విషయము గూడ ఆలోచింపవలసియున్నది. బర్మా బియ్యము దిగుమతులు, ఈ రాష్ట్రమునందలి పరిసాగు అభివృద్ధికి నష్టకరము. సాగుయోగ్యమగు భూమి కావలసినంత యున్నంతవరకు, ప్రభుత్వమువారికి దేశమున పరిసాగును ప్రోత్సహింపవలసియున్నది. ప్రస్తుత యుద్ధపరిస్థితు లిందుకు అపూర్వ మగు అవకాశముల కల్పించెను. అయినను ప్రభుత్వమువారు వానిని పూర్తిగ నుపయోగించుకొనుట లేదు. గత వత్సరము అధికారులు "ఆహారపదార్థముల నెక్కువగ పండింపుడ"ను ఉద్యమమును ప్రారంభించినను గూడ, ధాన్యపు ఉత్పత్తి మామూలుకంటె నూటికి 3 వంతులు తగ్గెనేగాని హెచ్చలేదని అధికారుల లెక్కలే దెలుపుచున్నవి.

ఇక పంటసరకులను దాచుచుండిరను ఆరోపణల గురించి; దేశమున తగినంత సరకు లేదని దెలిసినపుడు ఇట్టి దాపరికములు సహజము. కాని ఇట్టి చర్యలను నిరోధించుటకు డిఫెన్సు శాసనసంబంధనలక్రింద, అనేక అధికారములను ప్రభుత్వమువారిదిచరకే కల్పించుకొనియుండిరి. వానిని సరిగ నమలుజరుపుచున్న యెడల— వర్తకులవద్ద నెంతెంత సరకు ఉన్నదో దెలియుట ప్రభుత్వమువారికి కష్టముగాదు. ఇక, వ్యవసాయకులలో పెద్ద రైతులు గాని, ఇతర వ్యక్తులు గాని ఎక్కువ ధాన్యమును నిలువ జేసియున్నచో, ఈ విషయమును గూడ ప్రభుత్వమువారు రెవిన్యూ అధికారుల ద్వారా సులభముగనే దెలిసికొనవచ్చును. నిజముగ నటుల సరకు నిలువయున్నచో, దానికి ధర ఇచ్చి తీసుకొనుటకు ప్రభుత్వమువారి కిదివరకే అధికార మొసగబడెను. వర్తకులవద్దను వ్యక్తులవద్దను అదనముగ నున్న సరకును ప్రజల కందుబాటులోనికి దెచ్చుటకు అధికారులకు సమస్త మగు అవకాశములును గలవు. అట్టిచో— నేటి క్లిష్ట పరిస్థితులకు - వ్యక్తులు సరకుల దాచుచుండుటయే కారణమనియు, ప్రజల కాహారపదార్థములు లభించుట కిదియే ప్రబలమగు ప్రతిబంధకముగ నున్న దనియు నుదహరించుటయం దర్థమేమి?

అసలే లోటుగ నున్న పంటనుండి, ప్రభుత్వమువారు తమసైనికశాఖకును, ఎమర్జెన్సీలకును, సింహళమువంటి పొరుగు దేశములకు ఎగుమతులకొరకును వేలకొలది టన్నుల ధాన్యములను కొనుచుండుట గూడ, నేటి పరిస్థితుల కెంతవరకు కారణమో గవర్నరుగారు గుర్తించిరా? సరకు విస్తారముగనున్న ప్రదేశములనుండి, లోటుప్రాంతములకు తెచ్చుకొనుటకు రైల్వేలపై తగిన రవాణా సౌకర్యముల నొసగకుండుటచే, పరిస్థితు లెంత విషమ మగుచున్నవో గవర్నరుగారా లోచించిరా? వీని నర్దుబాటు చేసుకొనుట— రాష్ట్రీయ ప్రభుత్వమున కసాధ్యమా? ఇట్టి సందర్భములలో— అధికారవర్గము తనపథుల సరిగ నిర్వహింపజాలకున్న దనియు, అడ్డైజరుల పరిపాలన యెంత త్వరితముగ తుదముట్టిన, నంతమంచి దనియు ప్రజలనుకొనుట తప్పా?

## కిస్కాపై అమెరికనులు విజృంభించవచ్చును

### అట్టూ యుద్ధఫలితము

వాషింగ్టన్, మే 31:—
అట్టూలో ఇంకను మిగిలియున్న రెండువందలమంది జపాను సైనికులు మరఫిరంగుల సహాయముతో పోరు సాగించుచున్నట్లు అమెరికా సంయుక్తరాష్ట్ర నౌకాదళశాఖవారు నేడు ప్రకటన చేసిరి. ఈ రెండువందల మందిని సంహరించుటకు ఎక్కువకాలము పట్టదు.

### కిస్కాకు ఉపద్రవము

ఉత్తర పసిఫిక్ ప్రాంతమున అల్యూషియను దీవులలో అట్టూకు ప్రక్కనున్న కిస్కాదీవిపై అట్టూలో నెలకొన్న అమెరికను విమానములు నిరంతరము దాడులు సాగించుట నిశ్చయము. కిస్కాలో నున్న 10 వేల శత్రుసేనకు సప్లయిలు చేరకుండ అమెరికను యుద్ధనావలు ముట్టడి సేయును

### అమెరికాకు భయము తీరినది

అట్టూ జపానువారిచేతిలో నున్నంత కాలము అచ్చటినుండి జపానువారు అమెరికా సంయుక్తరాష్ట్రములపై దండయాత్ర సాగింతురను భయముండెనట్లయి, ఇప్పుడా భయము తీరినదనియు న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను అను పత్రిక వ్రాసెను. ఇప్పుడు అట్టూనుండి జపానుదేశము పైకిపోయి బాంబరు విమానములు బాంబులు వేయుటకు వీలేర్పడినదని తెలుపుచు జపానుపై విమానదాడులు జరుగుటవల్ల మంచిఫలితములు కలుగునని ఈ పత్రిక సంతోషము వెలిబుచ్చుచున్నది. బాగా వృద్ధియైన మిత్రబలము పసిఫికురంగంలో వ్యక్తమగునని చర్చలుగారు చెప్పినమాట ఉత్తరపసిఫికులో అట్టూలో అప్పుడే ఫలించినదనుచున్నది.

### జపానుకు అపాయము వాచ్చినది

అట్టూనుండి అమెరికనుసేనలు జపాను దేశముమీదకు త్రోసికొని పోగలవని న్యూయార్కు టైమ్సుపత్రిక వ్రాసెను. జపాను ఎంతబ్రహ్మాండమైన ప్రయత్నము చేసినను అట్టూను తనచేతినుండి ఈ తేపజారవిడుచు కొనకుండుటకు అమెరికనులు దృఢప్రతిజ్ఞులై యున్నారు.

## అలెగ్జాండ్రియాలోని ఫ్రెంచి నౌకాదళం

### వెంటనే యుద్ధకార్యాలకు ఉపయోగపడవు

అలెగ్జాండ్రియా, జూను 1:
అలెగ్జాండ్రియాలోని ఫ్రెంచి నౌకాదళం బిచ్చికముగా మిత్రమండలి పక్షమున చేరిపోరాడు ఉద్దేశ్యము వెలిసినట్లు అధికారికత్యా యిక్కడ ప్రకటింపబడెను.

అలెగ్జాండ్రియాలో యుండే అడ్మిరలు గాడ్ఫ్రెగారు ఆతని నౌకాదళము స్వంతయిష్టంమీద మిత్రమండలిపక్షమునకు చేరారని లండనులో దెలుపబడెను. వారు నుండుగా జిరోసేనానితో యీ విషయమున రాయబారాలు జరిపి అట్లుచేసిరి. ఈ రాయబారాలను జిరోసేనాని బ్రిటిషు ప్రభుత్వానికి అపుడపుడు పూర్తిగా దెలుపుచుండెను. ఈ దళమునకు ఆహారసప్లయి మానివేయబడెనని విషీప్రభుత్వం చేసిన ఆరోపణ యేమాత్రం నిజంకాదు.

### నావలు వెంటనే ప్రయోజనపడదు

అలెగ్జాండ్రియాలోని ఫ్రెంచి నౌకాదళం మిత్రమండలితో చేరిన కారణమున మన నౌకాబలము నకు ఆ నావలు వెంటనే ఎక్కువ ప్రయోజనపడునని అనుకోరాదని రాయిటరు నౌకానిలేఖరి వ్రాస్తున్నాడు. ఈ నావలు మూడేండ్లనుండి రేవులోనే యుండినందువల్ల అవి వెంటనే పోరాటములలో పాల్గొనుస్థితిలో బహుశా ఉండవని ఎంచబడుచున్నది. అవి యుద్ధచర్యలలో పాల్గొనుస్థితిలో నుండటానికి కొన్నినెలలు పట్టవచ్చును. ఈనావలలో మూడు 10 వేల టన్నుల క్రూయిజర్లు కలవు. వర్తక నావల మార్గాలను రక్షించడమే ప్రస్తుతం వాటి ముఖ్యమైనపని అయియుండును. ఈ క్రూయిజర్లకు 8 అంగుళాల ఫిరంగులు కలవు.

## చైనా అధ్యక్షుని మరణము

న్యూయార్కు, మే 31:—
చైనా అధ్యక్షుడు లిన్ సెన్ గారి వాళ్ళ చనిపోయారని మెల్బోర్నులో రేడియో దెలిపెను. ఆతనికి 81 యేండ్ల వయస్సు యుండెను. 1932 జనవరి నుండి అతడు చైనా అధ్యక్షుడుగా నుండెను. జాతీయ పక్షమగు కుమింటాంగుకు వీరు విశేషముగా సేవ చేసిరి.

మదరాసు, జూన్ 1:—
చంగల్పట్టుజిల్లా నివాసియగు ఎం. నటరాజయ్యగారిని, (డిటెన్యూ) వేలూరు జైలునుండి, ఆరోగ్యం పరిలేని కారణమున, విడుదల చేసిరి.

చైనా యుద్ధం:

## యాంగ్జీ ప్రదేశమున ఘోరయుద్ధము

### ఇచాంగు వైపు చైనా విమానదాడి

చుంకింగు, మే 28:—
"హూపేరాష్ట్రంలో యాంగ్జీనదికి దక్షిణమున పాంగ్యాంగుకు పడమర చైనాసేనలు జపానుసేనలు ఘోరసమరమునందు తగులుకొనియున్నవి. క్రమంగా చైనా ముఖ్యపట్టణమగు చుంకింగును చేరుకొను ఉద్దేశ్యముతో పాంగ్యాంగునుండి పడమరగా రెండు డివిజనుల జపానుసేన విమానబలసహాయముతో బయలుదేరెను. నిన్న ఇచ్చట అనేక ముఖ్యస్థలములు బిదురుసార్లు చేతులు మారెనని చైనా ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నవి.

### ఇచాంగువై విమానదాడి

పైనీయ విమానములు ఇచాంగులో జపానుస్థావరములపై చిత్తజల్లుగా బాంబులు వర్షించెను. ఒక్క విమానమైనను నష్టముకాకుండ అన్నియు తిరిగివచ్చెను ఇచాంగు యాంగ్జీనది ఉత్తరతీరమున నున్నది.

### యాంగ్జీ ఉత్తరతీరమున చైనీయ విజయము

యాంగ్జీనదికి దక్షిణమున చాంగ్యాంగులో యుద్ధముసాగుచు ఇంకను ఫలితము తేలకుండగా ఈనదియొక్క ఉత్తరతీరమున చైనీయ బలములు విజృంభించి విజయములు చూరగొనుచున్నవి. సాక్చోహో పట్టణమును పట్టుకొనెను. సాక్చోహో నుండి చైనీయులు ఇచాంగుపైన సంరంభించుటకు వీలుకలదు.

రష్యా:

## గొప్ప యుద్ధమునకు సంసిద్ధత

### రష్యనుల అఖండ సన్నాహములు

మాస్కో, మే 31:—
రష్యను రేడియోద్వారా ఒక వ్యాఖ్యాత యిట్లుచెప్పెను:—
"యుద్ధముమాటు మణగియున్న ఈ సమయమునుపయోగించుకొని రష్యనులు బ్రహ్మాండమగు సన్నాహములు చేయుచున్నారు రష్యాలో ఎక్కడ ఎప్పుడు గొప్పయుద్ధము ప్రారంభమగును, జర్మనులు ప్రారంభింతురా రష్యనులు ప్రారంభింతురా అను ప్రశ్నలకు సమాధానము చెప్పుటకుమాత్రము శక్యము కాకున్నది."

ఇప్పుడు వివిధ రంగములలో జరుగుచున్న పోరాటము చాలా స్వల్పమైనది. కాకసస్ రంగంలో క్యూబాను ప్రదేశములో నవరాస్కుకు ఈశాన్యమున కొంతపోరాటము జరిగెను. బాల్టిక్లోయాకు దక్షిణమున యూక్రేన్ రంగమునడా నెట్టునదిని దాటజూచిన ఒక శత్రుసేనను సోవియటు ఫిరంగులు వెదరగొట్టెను. రాస్టావుకు పడమర ఫిరంగి సుండ్లకు జర్మనుల మందుగుండ్లు నిలువ ఒకటి ప్రేలిపోయెను.

లెనిన్ గ్రాడు రంగమున వాల్ఖావు ప్రదేశమున సప్లయిలతో నిండియున్న ఏడు రైలు బళ్లను ఏడు రక్షణ నిర్మాణములను శత్రువుకు నష్టమయ్యెనని రష్యను ప్రకటనలో కలదు.

మాస్కో రంగమున కాలినిను ప్రాంతమున శత్రుస్థావరముల నటకాయించిన సోవియటుసేన 140 మంది సైనికులను సైనికాధికారులను హతముచేసెను.

బర్మా యుద్ధం

## బర్మావై మిత్రవిమానాలదాడి

న్యూఢిల్లీ, మే 31:—
నిన్నటిరోజున 30 బ్రిటిషువిమానాలు కెలెమో ప్రాంతంపై దాడిసలిపినవని ఇండియా సంయుక్తయుద్ధప్రకటన తెలుపుతోంది.

అరకాన్ రంగంలో బుతిడాంగ్ సమీపంలో పోరాటవిమానాలు దాడిసలుపగా మిత్రవిమానాల కేమీ నష్టంకలుగలేదు.

బర్మాలో ఒకచోట జపానుసేనలు పెరెడ్ జరుపుతూ ఉండగా బ్రిటిషువిమానం బాంబులు వేసింది శత్రువుకు విపరీతంగా ఉంటుందని ఎంచబడుతోంది. రెండు గుడి పెలపై మరికొన్ని విమానాలు బాంబులువేసినవి. ఆకాశం మేఘావృతం అవటంవల్ల చాటుమాటు దాడులకు బ్రిటిషువిమానాలకు వీలుగాలేదు.

బ్రిగేడియర్ విన్గేట్ గారు కలకత్తాలోరేడియో ద్వారా బర్మాలోకి మిత్రసేనలెట్లు చొచ్చుకు పోగలిగినవో చెప్పారు. అచ్చటవున్నజపానువాళ్లు మొనగాళ్లమని చెపుకున్నారు గాని బ్రిటిషువారే సిద్ధహస్తులని చెప్పారు

## కాంగ్రెసు - లీగు సంధానము

### దేశదాస్య విముక్తికి ఏకైకమార్గము

### పాకిస్థానుపై కమ్యూనిస్టుపార్టి తీర్మానము

బొంబాయి, మే 31:—
పంచఖండములలో దేనికైతే, ఈ పోరాటము సాగుతోందో ఆప్రపంచ స్వాతంత్ర్యముతో భారతస్వాతంత్ర్యము పెనవేసుకొనియున్నది. గత పద్దెనిమిది మాసాలుగా మన ప్రజలుపడే ఎనలేని కష్టాలవల్లా, రెండేండ్లుగ జరిగే సంఘటనలవల్ల ఇది మరింత రూఢి అవుతోంది. అని కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసువారి దీర్ఘ తీర్మానసారాంశమై యున్నది.

### విపులసమీక్ష

సదరు తీర్మానములో యుద్ధ సమీక్ష, భారత ప్రతిష్టంభన దాని పరిష్కారానికి కార్మిక, కర్షక సంస్థల నిర్మాణము విద్యార్థులు, స్త్రీల సంఘాల స్థాపన, జాతీయైక్య సాధనకూ నాయకుల విడుదలకు పై సంఘాలవారి బాధ్యతా తెలుపబడింది.

### ప్రతిష్టంభ పరిష్కారము

దేశరక్షణకు, శత్రుదాడికి, కమ్యూనిస్టులు సిద్ధమై శత్రు దోహదచర్యల ఖండిస్తూ, భారత, విదేశీయ సైనికులకు తాము తోడ్పడుతూ ప్రజాసహకారం లభ్యమయ్యేట్లు చూడాలి. ప్రతిష్టంభన పరిష్కారమూ, కాంగ్రెసు-లీగు ఐక్యం, జాతీయప్రభుత్వ స్థాపనే ఇదే కమ్యూనిస్టుల జపమంత్రం గావాలె అని సూచింపబడెను.

ఆహారసంఘాలు స్థాపించి, ఆహార సమస్య సక్రమంగా పరిష్కరించబడేందుకు తోడ్పడాలి. కార్మికులు సమ్మె సాగించుటగాని యుద్ధానికి నష్టం కాబట్టి అట్టివి తటస్థించకుండా కమ్యూనిస్టులు గట్టిచర్య తీసుకోవాలని కోరబడెను.

### దేశభక్తి

రష్యన్ల దేశభక్తిని ప్రశంసించిన మీదట మన మాతృదేశరక్షణకు మిత్రరాజ్యాలతో కలసి పోరాడకపోతే ఫాసిస్టు దాస్యానికి దారితీస్తుందని సూచించాలెనని అందువల్ల శత్రుశిక్షణకు అంతా ఏకంకావాలని తీర్మానించారు.

### పాకిస్థాన్ విభజన హక్కు

పాకిస్థాన్ విషయంలో కమ్యూనిస్టులైఖరి ఈ క్రింది విధంగా స్పష్టపరిచారు:— "మన దేశస్వాతంత్ర్యానికి, మాతృదేశరక్షణకు వివిధజాతులమధ్య విద్వేషం, అనైక్యం ఉండరాదు. ఇది అనుపూర్వికమై అన్యాయాలవల్లా, సామ్రాజ్యవాదుల పాలనవల్ల కలిగిన ఫలితాలు. అందువల్ల వాటినివారణకు, ఏకీభావానికి వివిధజాతుల ప్రాథమిక సత్వాల రక్షించాలి. స్వతంత్ర సంస్థాపనానంతరం సర్వసమత్వం నెలకొల్పబడుతుందని తెలపాలి.

(అ) భారతీయులలో ఏకప్రాంతమునందలి ఏశాఖవారుగాని, ఏకచారిత్రక సంప్రదాయం, ఏకభాష, ఏకసంస్కృతి, ప్రత్యేకజాతీయతను నిరూపించే ఆచారాలు గలవారైనట్లయితే భారతస్వతంత్ర సమాఖ్యలో వారి ఇచ్ఛానుసారంగా స్వతంత్రసంస్థగ ఉండవచ్చును. అనగా ఇప్పుడా ప్రాంతాలు బ్రిటిషువారియొక్కగాని సంస్థానాలయొక్కగాని కృత్రిమసృష్టిచే విడివడివున్నవి తిరిగి ఏకప్రాంతంగా నిర్మింపబడగలవు అవిధంగా స్వతంత్ర భారతవర్షంలో పఠానులు, సిక్కులు, పంజాబీలు, సింధీయులు, హిందూస్తానీయులు, రాజస్థానీయులు, గుజరాతీవాళ్ళు, బెంగాలీలు, అస్సామువాళ్లు, బీహారువాళ్లు, ఒరిస్సులు, ఆంధ్రులు, తమిళులు, మహారాష్ట్రులు, కన్నడులు, కేరళులు అనే స్వతంత్ర రాజ్యాలుంటాయి

(ఆ) ఇట్టి నూత్నప్రభుత్వాల్లో నిలచే మైనారిటీల సంస్కృతి, భాష, విద్యనట్టి పూర్వకంగా రక్షించ బడాలి. వాటిని ఉల్లంఘిస్తే శిక్షించాలి.

(ఇ) జాతి, మత కులాలవల్ల ఏర్పడిన ఇబ్బందులు సౌకర్యాలు నిర్మూలించబడాలి

ఆట్టి ప్రకటన ఇచ్ఛానుసారం విడిపోయే హక్కు ఉండి, లీగు కాంగ్రెసు ఐక్యం కుదరాలి. ఇది ముస్లింలకు అనుకూలమే. బెంగాల్లోని తూర్పు ఉత్తర జిల్లాలలో ముస్లిములు హెచ్చుగా ఉన్నచోట ప్రత్యేకరాష్ట్రంగా ఉండవచ్చు అంటేగాని మతాలబట్టి రెండుఖండాలు చెయ్యాలనటం అన్యాయం. ఇందువల్ల ఏకీభావం కుదిరి ఇప్పటికన్న హెచ్చు సామరస్యం సంభవం కావచ్చు.

### కాంగ్రెసులీగు సమాధానం

ప్రజలు ఏపార్టికి చెందినా కాంగ్రెసు లీగులు కలవాలనే అనురక్తి పెరుగుతోంది. ఉభయసంస్థల నాయకుల దృక్పథాలు సన్నిహితమౌతున్నవి. అందువల్ల నిస్పృహకు తావులేదు. ఇప్పట్ల దేశదాస్య విముక్తికి కాంగ్రెసు-లీగు సత్వరసంధానమే ఏకైక మార్గం.

## స్థానిక వార్తలు

### దక్షిణ ఆర్కాటులో తుపానునష్టం

మదరాసు, జూన్ 1 —
దక్షిణమున యిరవల తుపానువలన కలిగినష్టంగూర్చి తెలుసుకొని తగు సహాయకార్యములు చేయించుటకై, రిలేన్యూబోర్డు సభ్యులను ఇ. సి. పుడుగారు దక్షిణ ఆర్కాటుజిల్లాకు వెడలిరి.

వెంటనే సహాయకార్యములు జరిపించుటకు ఆ జిల్లాకలక్టరకి ప్రభుత్వంవారు రూ 18000 ఒసంగిరి. వరదనష్టం వివరాల గూర్చి త్వరలో ప్రభుత్వంవారొక ప్రకటన గావింతురు.

### ఎ. ఆర్. పి. ఉద్యోగులు-ఎన్నికల ప్రచారం

మదరాసులో ఎ. ఆర్. పి. వార్డనలు కొందరిని ఎసంబ్లీ ఉపయెన్నికలలో ఒక పార్టీ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం చేయించుచున్నారు. ఎ. ఆర్. పి. వారు ప్రభుత్వ జీతాలు పుచ్చుకుంటున్నారు, కనుక అట్లు చేయరాదని సూచించుచు కాంగ్రెసేతర సభ్యులగు టి. జి. లక్ష్మణస్వామి మదల్యారుగారు ప్రభుత్వ కార్యదర్శికి వ్రాసిరి.

## తల్పడే కేసు

(1-వ పేజి తరువాయి)

ను గూర్చి ప్రస్తావించిరని గూడ క్రింది కోర్టువారు చెప్పిరి. కాని ఆ విషయము చర్చింపబడుచున్న సమయమున ప్రభుత్వ న్యాయవాదులు హఠాత్తుగా ఈ విషయము తెలుపబడెనని గాని, వ్యవధికావలెనని గాని కోరియుండలేదు.

### 209 సెక్షను

కోర్టువారు గావించిన ఉత్తరువు ఇండియా ఆక్టు 209 (1) సెక్షనును అనుసరించుటలేదని గావింపబడిన విమర్శకు ప్రత్యుత్తర మొసంగుచు, న్యాయమూర్తులు తీర్పులో నిట్లు చెప్పిరి:—

ఈ కోర్టువారు గావింపబడిన ఉత్తరువు యొక్క స్వరూపము స్థితిగతులనుబట్టియు, అవసరములనుబట్టియు భేదించుచుండును.

హైకోర్టు కేవలము ఉత్తరువులను మాత్రమే చేయు కోర్టు మాత్రమే యను వర్ణమును ఇండియా ఆక్టు 209 (1) సెక్షనుకందలి ఆభరుమాటలకు బొంబాయి హైకోర్టువారు తీయుచున్నారు. కాని యిది కేవలము సంకుచితమైన వ్యాఖ్యానము. తనడిక్రీలను అమలుచేయు ఏర్పాటు ఫెడరల్ కోర్టుకు లేకపోవుటచేత ఫెడరల్ కోర్టు ఉత్తరువు మాత్రము చేయవలెనియు, అమలుచేయదగిన డిక్రీని చేయరాదనియు ఉద్దేశింపబడినమాట వాస్తవమే. కాని ఈ కారణముచేత ఫెడరల్ కోర్టువారి ఎదుట విచారింపబడు కేసులన్నిటిలోను, హైకోర్టు కేవలము డిక్రీలను అమలుచేయు కోర్టని చెప్పరాదు.

ఇదివరకు గావించిన అర్జీదారుకు కారణము లేవో యిదివరకే తెలుపబడెను. ఇప్పుడు ఉత్తరువును మార్చుటకెందుకు వీలులేదో గూడ ఆమాటలే తెలుపగలవు.

### దరఖాస్తుదారుని డిటెన్షను

తమ ఆక్షేపణలను గాని, దరఖాస్తుదారుని డిటెన్షనుకు కారణములను గాని బొంబాయి ప్రభుత్వమువారు వ్రాతమూలకముగా తెలిపినట్లు కనబడదు. ఈ విషయమై బొంబాయి హైకోర్టులో విచారణ జరిగినప్పుడు దరఖాస్తుదారుడు డిటెయిను చేయబడిన సెక్షను అక్రమముకాదని వాదింపబడినట్లు తెలియుచున్నది. కోర్టువారు ఉత్తరువు చేసినప్పుడు బొంబాయి అడ్వకేటు జనరలు లేకుండెను. ఈ కారణముచేత యితరకారణములేమైన బొంబయి ప్రభుత్వమువారు చెప్పగలరో లేదో కనుగొనుటకు అవకాశము లేకపోయెను. ఇతరకారణములేమియు లేనిచో 26 నిబంధన చెల్లదని ఈ కోర్టువారు నిర్ణయించినపుడు ఒక 'రిట్' జారీచేయుటకు వేచియుండక బొంబయి ప్రభుత్వమువారు అవసరమైన చర్యగైకొనియుండవలసినది. ఈ కోర్టునిర్ణయము సరియైనదాయని కనుగొనుటకు ప్రభుత్వమువారికి హక్కు కలదు. కాని అది వేరువిషయము, 'హేబియస్ కార్పసురిట్టును' జారీచేయు అధికారమును శాసనసభవారు హైకోర్టువారి కొసంగిరి. కనుక యెట్టిదర్యగైకొనవలెనో నిర్ణయించు అధికారము హైకోర్టువారికి పదిలపట సమంజసము. ఇందు విషయమై మేము అభిప్రాయము మార్చుకొనుట కెట్టి కారణములులేవు. ఆయా సందర్భముల ననుసరించి హైకోర్టువారు చర్య గైకొనవచ్చును. ఇండియా ప్రభుత్వ శాసనము 209 సెక్షను ననుసరించి విధిగా తాను గైకొనదగిన చర్య తప్పక మరెట్టి చర్య గైకొను బాధ్యత తాను వహింపజాలనని బొంబాయి హైకోర్టు ప్రధానన్యాయమూర్తి చెప్పిన మాటలకు యెట్టి ప్రాముఖ్యము యివ్వజాలము. ఆ యా స్థితిగతులను బట్టి మాత్రము ఈ కోర్టువారు తమ వుత్తరువులను గావింపగలరు. కనుక రికార్డులు బొంబాయి ప్రభుత్వమువారికి పంపివేయబడును.

# రాయలసీమ దుస్థితి తొలగుటకు

## ఆంధ్రరాష్ట్రమే తారకమంత్రము

### రాయలసీమ ఆంధ్రుల కొకమనవి

[అనుముల సుబ్రహ్మణ్యం బి. ఎ. బి. యల్.]

వినాయకుని వివాహమునకు కేయివిఘ్నము!! ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు—తుంగభద్రానది ప్రాజక్టుకువలెనే అంతకంటె కొంచె మెక్కువ విఘ్నములేయని తోచుచున్నవి.

### నేటియుద్ధ మొక యాటంకమా?

ప్రపంచమంతా ప్రబల యుద్ధములో మునిగియుండు నీ సమయములో నీయాంధ్ర రాష్ట్రపునోడు వినువారెవరు? అని యొక వాదము. కాని, నేటియుద్ధపు ప్రసక్తికిని ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకును అంత సన్నిహిత సంబంధము నాకు గానరాలేదు. ఆంధ్ర రాష్ట్రపు టాంధ్రోశనము యుద్ధకాలమున బుట్టిన పసిపాప గాదే! యుద్ధము ప్రారంభము కాకముం దేగూటంకముం డెను? అను ప్రశ్నకు జవాబు నొసగువారెవరు? పోనిండు, యుద్ధమని యే యవసర కృత్యమును మనము మానితిమో కొంచెము సెలవిచ్చెదరా? అంతే గాదు. యుద్ధమున జయము గలుగగనే భారత స్వాతంత్ర్యముతో బాటు ఆంధ్రరాష్ట్రియమూడ లండన్ న్యూయార్క్ నగరములనుండి దిగుమతి యగునని పూనీపడేవారెవరున్నారు? యుద్ధమునది యొకసాకుగాని సరియైన యాటంకమున నమ్మ తెలుగువారెందురా!

### రాయలసీమవారి వాదము

రాయలసీమాంధ్రులు ఆంధ్రరాష్ట్ర వ్యతిరేక వాదులను వింత యభిప్రాయ మొకటి ప్రబలియున్నది. నేను రాయలసీమనివాసిని. మా ప్రాంతపువారికష్టనిష్ఠురములు మనోభావములు నాకు కొంత తెలుసును. రాయలసీమ సభలలో చేసిన తీర్మానముల పఠించువారికవగాహనమగు విషయమేమన, వారి యార్థిక పరిస్థితు లభివృద్ధి గాంచువరకును, ఆంధ్రరాష్ట్రనిర్మాణమునెడ వారుత్సాహవంతులు కాజాలరనియే గదా! ఈ విషయమెట్లున్నదనగా, పెండ్లియగువరకు పిచ్చి కుదురదు, పిచ్చికుదురువరకు పెండ్లికాదనునట్లున్నది.

మా రాయలసీమ సోదరులకు నేజేయుమనవి యేమనగా, భాషాసామ్యము గల తెలుగువారికి నీయెడమండు సానుభూతి యితరులకెట్లుండును? ఇంటిపై నధికారము లేనివారేమి చేయగలుగుదురు? ఇల్లు తినదైనచో, అందేభాగమైన పడిపోవునిస్థితియందుండుచో తాను కూర్చుండుగది గట్టిగా నన్నదని శాంతి నొందియుండువా డెవడైనను డున్నా? రాష్ట్రము మనదైనచో న్యాయసమ్మతమైన నీకోర్కె తీర్పక యెన్నిదినములు జరుగగలవు? ఒకవేళ ప్రస్తుతపు శాసనసభలో ఆంధ్రప్రతినిధు లందరును తుంగభద్రాప్రాజక్టు కావలెనని యేకగ్రీవముగ కోరుచో మన తమిళ సోదరులు తిరుచినాపల్లి ప్రాంతమున యుచితముగ రేడియో సెట్టు లంటకంటె యవసరమని వాదింపరా? పరిస్థితులిట్లుండ, నేడే మా ప్రాజక్టుల నిర్మాణమెనరింప జేసినచో ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు మే ముత్సాహము గన్పరచెద మని వాదించుట న్యాయమా? ఇక మనము కోరదగినవి లిఖితరూపకమైన యార్థిక సంరక్షణలు మాత్రమే. అట్టివి శ్రీ బాసు ప్యాక్టునందు నేర్పబడినవి. అవి చాలనిచో మరికొన్ని చేర్పవచ్చును. అట్లు చేసినను, మాకు నమ్మకము లేదనువారికి ఆత్మవిశ్వాసము సహితము 'సహి' యనవలసి వచ్చును.

### రాయలసీమ ప్రస్తుత స్థితి

రాయలసీమ సోదరా! మద్రాసు రాష్ట్రమున రమారమి 80 సం॥ముల గ మనము ప్రాజక్టు కొరకై ప్రార్థించినామే! మనగోడు వినినవారెవరు? సంవత్సరమునుండి మరు సంవత్సరమునకు సాయిల్ టెస్టులని సింగినాదములని కాలవ్యాపనమొనర్చు మద్రాసు కలగూరగంప రాష్ట్రపు ప్రభుత్వముక్రింద నుండుటకు నీకింకను మనసెట్లొప్పెను? విద్యానగర ప్రభుత్వమునాడే తుంగభద్రానది పవిత్రతోయములందలి భూసారమునకు తగినదని 20,000 ఎకరముల పరిమితి సానుగల కంట్లీ కామునాపురపుభూములు తెలుపుచుండ నేటి సాయిల్ టెస్టు లరవఇంజనీరుల కన్నప్రదానము చేయించుటకే యని గుర్తింపజాలని నీయమాయికత నేమనవలెను?

ఇదిగో, రేపోమాపో మద్రాసుప్రభుత్వము క్రింద తుంగభద్రాప్రాజక్టు నిర్మాణమునని తలంచుట, గంపెడాశతో యెదురుచూచుట గన మనసున్న ప్రతివానికి జాలిగలుగును.

ఇక మద్రాసుప్రభుత్వోద్యోగుల కరుకన్నులున్నను దీనులు కాన బడరు వీనులున్నను మనవులు వినగబడవు" రాయలసీమ రైతులకు త్రాగునుబకు నీరు కరవైనను, వారు ప్రసమంతమైనను పనిచేయుటలేదు. అట్లుగాక రాష్ట్రపరిపాలనము నీచేతిలో నుండిన నీకష్టము లెన్నడు తీరుచుండెను. సాటి సోదరాంధ్రుడెవడైన నీ సరుపాయముల పరికింపకయే బహుళ జలప్రపూర్ణ సస్యశ్యామల శోభితమైన కావేరీ ప్రాంతములకింకను సౌభాగ్యలక్ష్మి జేకూర్చవలెనని మెట్టూరు, పైకారమున్నగు ప్రాజెక్టులకై ప్రాకులాడియుండునా! సత్వరముగ మనకు తుంగభద్రా ప్రాజక్టు నిర్మాణము గావలయుననుచో ఆంధ్రరాష్ట్ర సంపాదనమే తారకమంత్రమని మనము గ్రహింపవలయును.

### మరల ప్రాతప్రశ్న లేనా?

వాదనల కంతమే మైననుండునా? పూర్వపక్ష సిద్ధాంతములకు గడంగిన మనవారిలో కొందరు ఆంధ్రరాష్ట్రము స్వయంపోషకము కాదేమో యను సందేహము సూచించువారున్నారు. నిజముగ ఆ సందేహము వారి మానసములు నుదయించినదేనాయని నా కనుమానము. అట్టివారే ఏ పరిస్థితుల పరిశీలించి వాదించుచుందురో నాకింకను అవగాహనకాలేదు. ఖండితముగ స్వయంపోషకసమర్థము గాజాలని పశ్చిమోత్తర పరగణాయటుంచి, ఒరిస్సా సింధు రాష్ట్రములమాట యటుంచి, తుదకఖండధూప్రదేశము లేని కన్నడ రాష్ట్ర ప్రయత్నములకు లేనిసందియములు ఇటలీదేశమున కంటె వైశాల్యము గలిగి, అఖండ భూప్రదేశము గలిగి భారతదేశపు భాషలలో మూడవది యని పరిగణింపబడిన తెలుగుభాష మాటాడువారి రాష్ట్రము స్వయంపోషక సమర్థము కాదనినచో నిక రత్నగర్భయగు భారతదేశమే స్వయంపోషకము కాజాలదేమో. వీరిదృష్టిని 3 కోట్ల జనసంఖ్యయు 117,000 చదరపు మైళ్ల వైశాల్యము గల సకలాంధ్రభూమి నటుండ నిండు. మద్రాసు రాష్ట్రములోని ఆంధ్రభాగమే 74,875 చదరపు మైళ్లకు పైగానున్నదే. ఈక్రింది విషయముల గమనింపుడు:—

| | ఆంధ్రజిల్లాలు (మద్రాసును (విడచి) |
|---|---|
| మదరాసురాష్ట్రము | |
| విస్తీర్ణము 1,33,893 చ. మైళ్లు | 74,875 చ. మైళ్లు |
| నగరముల సంఖ్య 330. | 115 |
| గ్రామముల సంఖ్య 44,509 | 23,411 |
| వ్యవసాయపుభూమి 33,031,679 యెకరాలు | 16,684,649 యెకరాలు |
| వరి (తడి) పొలము 10,140,881 ,, | 4,024,204 ,, |
| పప్పు ధాన్యాలు పండుపొలం 14,958,223 యె. | 8,479,040 ,, |
| ప్రత్తిపొలము 2,543,303 ,, | 1,163,154 ,, |
| గ్రామిశస్తు రూ. 9,26,51,196 | 3,95,07,273 రూ. |
| ఎక్సైజుపన్ను రూ. 3,39,30,305 | 1,41,43,854 రూ. |

ఈవిధముగ నెన్నివిషయముల పరిశీలించినను ఆంధ్రభూమినుండి ఆదాయము, వ్యయమునకంటె యెక్కువ యని తేలుచుండ, సందేహములతో కుందువారినంతలెక్కకొనవలసిన యగత్యమేమి? కన్నులుండియు చూడదలచికొనని వారికొక కోటి నమస్కారములు. నిజముగ సందేహములు గలవారి కిటువంటి లెక్కలేగాక రూపాయ అణాలు పైసలువరకు తీర్చుచెప్పవచ్చునని ధైర్యమున్నది.

### భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతము

మరియొక వాదనపట్టిస్తాను "అపలు భాషాప్రయుక్త రాష్ట్రసూత్రమే తత్త్వ" అని వాదింపగ విన్నాను. దేశైక్యతకా సూత్రము భంగపాటు గలుగజేయునట. ఇప్పుడు కాంగ్రెసు కార్యకలాపమంతయు భాషాప్రయుక్త రాష్ట్రముల సూత్రము ననుసరించి యే జరుగుచున్న దే అందువలన కాంగ్రెసు కలాపమున నైక మత్యము భంగపాటు గావించెనని చెప్పవా రున్నారా? ఒకళళ నొకరి నొకరు మించ ప్రయత్నింతురనిచో, అట్టి స్పర్ధలు దేశీయాన్నత్య సౌభాగ్యమునకు ప్రోద్బలమని యే యనవచ్చును. ఒక జాతియొక్క వ్యక్తిత్వమును గుర్తించుట యనునది దేశీయసౌభాగ్యసోపానమున మొదటిమెట్టు.

కాని అచిరకాలముననే యాపథకము విఫలమైనది. ఉత్తర హిందూదేశమున రాష్ట్రము లన్నియు నించుమించుగ భాషాప్రయుక్తములగ నుండుటచే వారి సారస్వతి మెంత యభివృద్ధి గాంచినదో చూడుడు. అట్టులుండుటచే దేశైక్యత కేమైన భంగపాటు గలిగినదా?

ఇక భాషాప్రయుక్త రాష్ట్రములవలన లాభములేమి? యని ప్రశ్నించువారు కొందరు. వాదముల కంతము లేదు. మానవుని యుక్తి శక్తులకు పరిమితియున్న దేమోగాని, అతని యజ్ఞానమునకు పరిమితి యనునది లేనే లేదు. సోదర! నీ యింటిపై నధికారము, భాషాసామ్యమైన లేని పలువురు చెలాయించుటమేలా? లేక నీవే చెలాయించుటమేలా? ఇక భారతదేశ స్వాతంత్ర్యమువలననుటకు లాభమేమి యని యడుగు వారితోబాటు వీరిని చేర్చి, వీరందరకు నొక పిచ్చి యాసుపత్రి నొకటి నిర్మింప జేసినచో మేలు! బహుభాషల, బహుభాషంగుల ప్రభుత్వ కార్యకలాపము జరిగించుట కంటె నీ భూమిలో పరిపాలనా కృత్యములు, కోర్టు వ్యాజ్యములు మున్నగువన్నియు జరుగుచో, బహు భాషా కోవిదులగు నద్యోగులతో పనియేమి. పరిపాలనా వ్యయమెంతయేనితగ్గును. ఉదాహరణకు మరియొక విషయ మాలోచింపుడు. నేను మద్రాసు ప్రభుత్వము విద్యాశాఖ కర్చు రమారమి (2, 57, 95, 526) రూ॥ లలో నెంతభాగము మన ఆంధ్ర జిల్లాలలో కర్చుపెట్టుచున్నదో, ఎంతభాగము తమిళ ప్రాంతమున వినియోగించుచున్నదో పరిశీలింపుడు. అదిగాక వైద్యశాఖ, పబ్లికు హెల్తు, నైబరినరి వ్యయములలో గూడ నెక్కువ భాగము తమిళప్రాంతములందే కర్చగుచున్నదని దేలును.

నీ జాతికి, వ్యక్తిత్వమునకు, ఆత్మ గౌరవమునకు, ప్రాణములకంటె నెక్కువ దగు నీ భూమికు, నీ కన్నులయెదుట నవ్యాయము జరుగుచుండ నిక నెన్నిదినము లిట్లోర్చియుందువు? ఓర్చు శాంతశీలురుల లక్షణములలో నొకటియని తలచుచున్నావేమో! అట్టిదివట్టిభ్రమ. కార్యసాధననీపైనున్నదిగాని తనంతట నేదియు యాడిపడదని గుర్తింపుము.

ఈ సంవత్సరము ఆంధ్ర మహాసభ బల్లారి నగరమున సెప్టెంబరు నెలాఖరు వారమున జరుగునని నిర్ణయించినారు. అందు పాల్గొని నీ విధ్యుక్త ధర్మమును నెరవేర్చి నీ తల్లి ఋణమును కొంతైన తీర్చుకొనుము.

| | |
|---|---|
| మదరాసురాష్ట్రము | ఆంధ్రజిల్లాలు (మద్రాసును (విడచి) |
| విస్తీర్ణము 1,33,893 చ. మైళ్లు | 74,875 చ. మైళ్లు |
| నగరముల సంఖ్య 330. | 115 |
| గ్రామముల సంఖ్య 44,509 | 23,411 |
| వ్యవసాయపుభూమి 33,031,679 యెకరాలు | 16,684,649 యెకరాలు |
| వరి (తడి) పొలము 10,140,881 ,, | 4,024,204 ,, |
| పప్పు ధాన్యాలు పండుపొలం 14,958,223 యె. | 8,479,040 ,, |
| ప్రత్తిపొలము 2,543,303 ,, | 1,163,154 ,, |
| గ్రామిశస్తు రూ. 9,26,51,196 | 3,95,07,273 రూ. |
| ఎక్సైజుపన్ను రూ. 3,39,30,305 | 1,41,43,854 రూ. |

## బందరు మునిసిపల్ సంఘం

బందరు, మే 30:—

బందరు మునిసిపల్ కౌన్సిలువారి అవసరసభ సామాన్యసభలు రెండును నిన్న సాయంకాలము జనాబ్ ఎం. ఎం. తక్కీసాహెబు ఛైర్మెన్‌గారి అధ్యక్షతను జరిగెను.

బందరుకు రానున్న నంద్యాలవాస్తవ్యులు శ్రీ రాజా పెదసుబ్బరాయశ్రేష్ఠిగారికి స్వాగత మిచ్చుటకు తీర్మానింపబడెను.

సామాన్య సమావేశములో సింధురాష్ట్ర మాజీప్రధానామాత్యులను జనాబ్ అల్లాబక్షుగారి అకాలమరణమునకు సానుభూతి దెల్పుటకు తీర్మానించబడెను.

మునిసిపాలిటీ పర్మనెంటు సిబ్బంది యూనవన్మందికి కరవుబత్తెము నిచ్చుటకు తీర్మానింపబడెను. (స్వ. వి.)

## చిత్తూరులో కలరావ్యాధి

చిత్తూరు, మే 31:—

సుమారు 10, రోజులక్రింద చిత్తూరులో కలరావ్యాధి అతి తీవ్రరూపముదాల్చి దినమునకు 7, 8 చొ॥ నగరవాసుల నాహుతి చేసుకొనుచున్నది.

మునిసిపల్ ఆరోగ్యశాఖవారు ప్రతిక్రియ చేయుచున్నారే కాని వ్యాధి తీవ్రత ఇంకను తగ్గలేదు. (స్వ. వి.)

## శ్రీ తాళుపుళం వార్త - సవరణ

మే 26 వ తేది పత్రికలో "శ్రీకాళుపుళం" అను శీర్షికను ప్రకటింపబడినవార్త కడపటి వాక్యము, "వారి స్వగృహమందు అసమానముగ వివాహము జరిపించిరి" అని యుండెవలెను. ఆ పొరపాటునకు విచారము తెలుపుచున్నాము.

## కి॥ శే॥ గాజులపల్లె వీరభద్రయ్యగారు

కడప, మే 30:—

ఈ జిల్లాలో విఖ్యాతి గాంచిన ఆయుర్వేద వైద్య శిఖామణులగు శ్రీ గాజులపల్లె వీరభద్రయ్యగారు 90సంవత్సరములు లోనుల నేవచేసి, వారి స్వగృహమున నబీకోటలో మొన్నటి దినము నిర్యాణ మొందిరని తెలుపుట కెంతయు చింతిల్లుచున్నాను. (స్వ. వి.)

## కి॥ శే॥ శ్రీ కన్నయ్య నాయుడు గారు

చిత్తూరు, మే 30:—

ఇచ్చట శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రతిష్ఠాపకులును ధర్మకర్తలును అగు శ్రీ కన్నయ్యనాయుడుగారు నిన్నటిదినం ఆకస్మికముగ దివంగతులైరి. వీరొక రాష్ట్రజనమందిరమున కూడ నిర్మించియుండిరి. (స్వ. వి.)

## కడపలో ధాన్యం రేషనింగు

### 10 వ తేదినుండి అమలునకు వచ్చును

కడప, మే 31:—

"బీదలలో బీదలకు కూడ వారికి కావలసిన తినుధాన్యము న్యాయమైన ధరలకు పంచిపెట్టు విషయములో మీరెల్లరు నాకు అన్నివిధముల సహాయము చేయవలెనని కోరుచున్నాను" అని ఈ దినము కడపజిల్లా కలెక్టరుగారైన డబుల్‌యు. హెచ్. మిచ్చెల్ గారు జిల్లాకలెక్టరు ఆఫీసులో సమావేశమైన సభకు అధ్యక్షతవహించుచూ ఒక విజ్ఞాపన గావించిరి.

జిల్లాపోలీసు సూపరింటెండెంటుగారైన శ్రీ ఉపేంద్రరాజుగారు రేషనింగు తక్కువగు ఈ పట్టణములో అమలునందుంచినగాని బీదలకష్టము తీరదని చెప్పిరి.

అందుపై ఒకనెలకు రు 30/- లేక అంతకంటె నెక్కువ ఆదాయము వచ్చువారందరికి జూన్ నెల 10 తేదినుండి రేషన్ ద్వారా బియ్యము, రాగులు, జొన్నలు, కొఱ్ఱలు, సజ్జలు బట్వాడా చేయవలెననియు, ఒక ప్రత్యేకధాన్యపుకొట్టు వెంటనే ఏర్పాటు చేయవలెననియు, మునిసిపల్ ఛైర్మెన్‌గారు జూన్ నెల 7 వ తేదీ లోపల ఈపట్టణములో రు 30/- ఆదాయము అంతకు ఎక్కువ వచ్చువారు ఎందరు గలరో వారి సంఖ్య తెలియచేసినచో, 10 తేదిలో పుగవారికెల్ల - రేషన్ కార్డులు బట్వాడా చేయవలెననియు రు 30 మించి ఆదాయము గలవారున్ను, కడపపట్టణమునకు పరిసరగ్రామములలో నుండువారలకు రేషన్ ద్వారా ధాన్యము కావలెనని కోరుచో, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు రేషన్ కార్డులు ఇవ్వవచ్చుననియు ఏకగ్రీవముగా తీర్మానములు ఆమోదింపబడెను.

### ఉపసంఘము

బీదలకు ధాన్యము చక్కగా దొరుకుటకై విచారణ సలుపుటకు 10 మంది సభ్యులగల ఒక సంఘము ఏర్పాటుచేయబడెను. ఈ సంఘమునకు కడప రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు అధ్యక్షులుగను, మునిసిపల్ చేర్మెన్‌గారైన రావుసాహెబ్ పి. శేషయ్య శ్రేష్ఠిగారు కోశాధికారిగను, శ్రీ ఎస్. కృష్ణస్వామి, బార్ ఆట్ లా గారు కార్యవర్శిగను ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

శ్రీమతి యల్లాప్రగడ సీతారుమారిగారు
నైజాం రాష్ట్ర ఆంధ్రమహిళాసభ అధ్యక్షురాలు

## చిత్తూరుజిల్లా ఆంధ్రమహాసభ

### నూతన కార్యవర్గము

తిరుపతి, మే 30:—

చిత్తూరుజిల్లా ఆంధ్రమహాసభ తిరుపతి పట్టణమున 29 వ తేదీ శ్రీ పి. ఎస్. గురవారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై నూతన సంవత్సరమునకు కార్యనిర్వాహక సంఘము ఎన్నుకొనబడెను. ఆంధ్రమహాసభ ఆర్గనైజరు శ్రీ పి. లక్ష్మీనారాయణశర్మగారు ఎన్నికలు జరిపిరి.

### కార్యవర్గము

ఈ క్రిందివారు నూతన కార్యవర్గముగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు: శ్రీ రాజా దామరకుమార వెంకటమహీపాల బహదూర్ వారు (కుమారరాజా ఆఫ్ కాళహస్తి), ఉపాధ్యక్షులు: శ్రీ రాజా ఆఫ్ కార్వేటినగరం, శ్రీ దావులూరు మునిరత్నం నాయుడుగారు తిరుత్తణి, శ్రీ సి రామిరెడ్డిగారు అడ్వొకేటు మదనపల్లె, ప్రధాన కార్యదర్శి: శ్రీ పి యస్. గురవారెడ్డిగారు తిరుపతి, సహాయ కార్యదర్శులు: యం. వి. పాపన్నగుప్త మదనపల్లి, డి రామబ్రహ్మం కుప్పం, సభ్యులు: డాక్టరు జగన్నాథరావు తిరుపతి, యం. రామచంద్రారెడ్డి అడ్వొకేటు, చిత్తూరు. పి. లక్ష్మీపతి అడ్వొకేటు మదనపల్లి బి. గోవిందరెడ్డి మహాసముద్రం చిత్తూరుతాలూకా. దోండా సాహెబ్ గారు కలికిరి, పోలంపల్లి లక్ష్మీనారాయణశర్మ కాళహస్తి, దొరకణ్ణు యం. యల్. ఏ తిరుత్తణి, డబ్ల్యు. ఆర్. కృష్ణస్వామినాయుడు, శ్రీ పల్లివేటి రాజారెడ్డిగారు పల్లివేడు చంద్రగిరి తాలూకా. (ఒ. వి.)

## కేంద్రశాసనసభాసభ్యత్వమునకు ఎన్నిక

## తేదీ 5—6—43 శనివారం

## కాంగ్రెసు అభ్యర్థి

## గద్దె రంగయ్యనాయుడుగారికి

## మీ వోటు నివ్వండి.

మఱచిపోవద్దు; ఆనాడు విధిగా పోలింగుస్టేషనుకు దయచేసి, మీ వోటు నివ్వండి.

.....ఈ స్థలము, కాంగ్రెసు అభిమానుల విరాళము.....

## ఈరిస్సా ఆంధ్రుల ఇబ్బందులు

### గవర్నరుతో ఇంటరువ్యూ

బరంపురము, మే 29:—

మే 28 వ తేదీని "విశాలాంధ్రవాణి" జాయింటు సంపాదకులైన శ్రీయుత దేవరాజు వెంకటకృష్ణారావు, మానూరి వెంకటరమణారావుగార్లు గంజాం కోరాపుట్టి ఆంధ్రమండలివారి తరఫున డామిసైల్ సర్టిఫికెట్సు, ఆంధ్రుల తదితర యిబ్బందులను నివేదించుటకొరకే నిమిత్తము గవర్నరుగారిచే పిలువనంపబడిరి. ఇంటర్వ్యూ నిన్నటి దినము 10 గంటలతో ముగిసినట్లు, సంభాషణ ధోరణి సుముఖముగా ఉన్నట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

## కి॥ శే॥ నరసింహదేవర కాశేశ్వర్రావుగారు

ఆలమూరు, మే 29:—

డా॥ నరసింహదేవర కాశేశ్వర్రావుగారు మే 27 వ తేది స్వగ్రామమగు ఆలమూరులో హృద్రోగముచే ఆకస్మికముగా చనిపోయిరి. వీరివయస్సు 40 సంవత్సరములు. శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు వీరి సోదరులు. సోదరులతోపాటు సహకారోద్యమ పురోభివృద్ధికి పాటుబడెవారు. హోమియోపైద్యశాస్త్రమునందు ప్రావీణులు. అర్జవనాన్ మొదలగు హోమియోపైద్యగ్రంథములను ఆరింటిని తెలుగులో వ్రాసి ప్రకటించిరి. ఆలమూరు ల్యాండు మార్టేజీ బ్యాంకు స్థాపకులు. మదరాసు సెంటలులోన్యాండు మార్టేజీ బ్యాంకులో డైరెక్టరుగ నుండి లోనను, కార్యనిర్వాహకవర్గములోను సభ్యులుగాయుండిరి. వీరి గౌరవార్థము ఆలమూరులోను ల్యాండు మార్టేజీ బ్యాంకు, యూనియను రూరలు బ్యాంకు ఆనాడు మూసివేసిరి.

## ఆంధ్రదేశ వార్తలు

### గుంటూరు

మే 29:—నిన్న సాయంకాలము హిందూ కళాశాల భవనములో గుంటూరు వైశ్య ప్రముఖులు ఓరియంటల్ థియాటరు నీ కార్యదర్శి శ్రీయుత పి. హనుమంతప్ప గారికి "లేనీటి" విందొసంగిరి

తరువాత శ్రీయుత దేశరాజు హనుమంతరావు (అడ్వొకేటు) గారి అధ్యక్షతక్రింద సభ జరిగెను. శ్రీయుతులు రా॥ బి॥ తెల్లాకుల జాలయ్య, రేకపల్లి భాస్కరరావు, పద్దె వెంకటసుబ్బయ్య, తదితరులు శ్రీయుతులు గుప్తగారు చేసిన సేవను గూర్చి మాట్లాడిరి (స్వ. వి.)

### గుంతకల్లు

మే 30:—ఆత్మకూరు తాలూకా అనంతి గ్రామంలో తాము స్థాపించిన ఆనాథశరణాలయమునకు నిధిని పోగుచేయుటకై శ్రీమతి జి శారదాదేవిగారు ఒకవారము దినములనుండి ఇచ్చట హరికథా కాలక్షేపములు జరుపుచున్నారు.

తమ కుమారుని వివాహ సందర్భమున స్థానిక ప్రముఖులు శ్రీ పోలా పెద్దవెంకయ్య శ్రేష్ఠిగారు ఒక కొప్పటిపాట్టీ నిన్న ఇచ్చిరి.

రెవిన్యూబోర్డు సభ్యుడు డబ్ల్యు. యస్. బ్రౌన్‌గారు ఇచ్చటికివచ్చి కోఆపరేటివు ధాన్యం అంగళ్లను తనిఖీచేసి వెళ్లిరి. (స్వ. వి.)

## మిత్రమండలి విమానదాడి

(1-వ పేజి తరువాయి)

బాంబులు వేసినప్పుడు కూడా స్పెయిను లోని పత్రికలు విమానదాడులను ఖండించలేదు. జర్మనీమీద ఇప్పుడు జరిగే విమానదాడులుమాత్రమే ఘోరమైనవట - కాని, స్పెయిను పత్రికలు ఆవిధంగా వ్రాయకూడదని స్పెయిను పత్రికలకు స్పెయిను ప్రభుత్వం ఉత్తరువులేసెను. సామాన్య జనులపై బాంబులు వేయడం చెడ్డదనే విషయాన్ని ఖండించకూడదనిన్ని, అటువంటి విమానదాడులకు ప్రతీకారంగా తిరిగి విమానదాడులు జరుగుటకు అవకాశము ఏర్పడునని యు, అందువల్ల సంక్షోభం హెచ్చునని యు, అకారణంవల్లనే యీ విమానదాడులు కర్శింపదగినవని యు స్పెయిను పత్రికలు వ్రాయవలెనన్నారు

వార్సా, రాటర్డాం, బెల్గ్రేడు, లండను నగరాలమీద జర్మనులు బాంబులువేసినప్పుడు ప్రతీకార దాడులు జరుగుననే విషయమును అప్పుడు స్పెయిను పత్రికలు చెప్పలేదు. కాని, యిప్పుడామాట చెప్పి గర్విస్తున్నారు. ఈ విమానదాడులను గూర్చిన సణుగుడు జర్మనులవద్ద నుండియు ఇటాలియనుల వద్దనుండియు జపానువద్ద నుండియు మన్నుందు ఇంకా ఇంకా మనము వినగలము. మనము కొంచెం దయ దాక్షిణ్యం యీ విమానదాడుల విషయంలో చూపుచుండవలెననే విజ్ఞాపనలు కూడా మనకు వస్తూఉంటాయి. మన విమానదాడులను గూర్చి శత్రువు దూషిస్తూ యిట్లా ప్రచారం చెయ్యడం కూడా శత్రువు యొక్క యుద్ధతంత్ర భాగమై యున్నది. మనము యీ విమానదాడులను వారి మాటవిని విరమిస్తే మనము ఇంకా ఎక్కువ అమెరికను సేనలను గోల్పోవలసివస్తుంది. ఎక్కువ అమెరికను సేనలను గోల్పోయిననే గాని శత్రువును జయించుటకు సాధ్యముకాదు.

### అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘంరద్దు

ఈ వారంలో రష్యా ప్రభుత్వం తమ దేశంలో ఉన్న అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘమును రద్దుచేస్తు ఉత్తరువు జారీచేసింది. ఈ సంఘముద్వారా గత 25 సం॥ ల నుండియు, ఇతర రాజ్యాలలోని కమ్యూనిస్టు సంఘములు నడిపించబడుచుండెను. ఇటీవల యీ అంతర్జాతీయ వ్యవహారసంబంధం నామమాత్రంగానేవుంది. ఆచరణలో లేనేలేదు. రష్యనులు ఇటీవల ఆవిధంగానే ప్రవర్తిస్తూవున్నారు. ప్రపంచమంతటా కమ్యూనిజం వ్యాపింపజేయవలెననే తత్వం లో వాడు ట్రాట్స్కీకాని, స్టాలిను కేవలం తన రష్యాలో మాత్రమే కమ్యూనిజం వృద్ధికావలెననే శ్రద్ధాసక్తి కలవారు. ఈ యుద్ధంలోకూడా రష్యాప్రభుత్వంతన స్వజాతీయ రక్షణకొరకే పోరాడుచున్నది కనుక ఇప్పుడు అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘాన్ని రద్దుచేయడం వల్ల ప్రపంచమంతటను కమ్యూనిజం వ్యాపింపజేయవలెననే సంకల్పం రష్యనులకు పోలేదని జర్మనులు జపానువారు తెలుపుచున్నారు. మనతో కూడా అదే విధముగా వాదిస్తున్నారు దానిని బట్టి చూడగా మిత్రమండలిలో అయికమత్యం వృద్ధియగుచున్నదనే భయము జపాను జర్మనీలకు కలుగుచున్నదని తెలియుచున్నది.

కాని నిజంగా రష్యావారు సంకల్పశుద్ధిగానే ఆ సంఘమును రద్దుచేశారు. ఆ సంఘాన్ని రద్దుచేయకపూర్వమంకంటె ఇప్పుడు మిత్రమండలిలో ఎక్కువ పరస్పరవిశ్వాసం కలుగవలదు.

### మనం నిర్భయంగా ఉండరాదు

ఇంతమాత్రంచేత యుద్ధం గట్టెక్కినదని మనం నిర్భయంగా ఉండకూడదు.

యుద్ధ సామర్థ్య సమీకరణ కార్యాలయమును ప్రెసిడెంటు రూజువెల్టుగారు కొత్తగా ఏర్పాటుచేసారు. మన శత్రుసామర్థ్యముల నన్నింటిని, సాధారణ పౌరులున్నూ సైన్యమున్నూ పూర్తిగా చేయవలసిన సేవసహాయమును చేయుటకు అతిశీఘ్రంగా పూనుకొనవలసియున్నదని రూజువెల్టు చెప్పిరి. ఇప్పుడు జరగే యుద్ధతంత్రం సర్వంగానే జయప్రదంగాని పాలనోగాని దీని అర్థమేమిటంటే మున్ముందుకాలం ఎక్కువ కార్యభారాన్ని మనము నిర్వహించి ఎక్కువ వ్యయప్రయాసలు [illegible] యున్నది.

## ప్రొద్దుటూరు

మే 30:—నిన్నటిదినం ప్రొద్దుటూరు శ్రీకన్యకాపరమేశ్వరి నాటకశాలలో కడప రామవిలాస సభవారు సారంగధర నాటకమును ప్రదర్శించిరి. శ్రీ నెలూరు నాగరాజరావుగారు, రాజరాజనరేంద్ర పాత్రను శ్రీ ఋష్యేంద్రమణి చిత్రాంగి పాత్రను ధరించిరి. శ్రీ జిల్లాకలెక్టరుగారు జిల్లాఆర్గనైజరు పి. నారాయణరెడ్డిగారు మున్నగు ఉన్నతాధికారులు నాటకమును చూడవచ్చిరి. (స్వ. వి.)


కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTS MANUFACTURING CO. P. B. 330, LAHORE.


## మదరాసు ధరలు

### పేరుసెనగ

మద్రాసు, జూన్ 1 —

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

| | |
|---|---|
| కొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం | |
| ,, ,, ,, | 88-0-0 89-8-0 |
| పేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం | 179-0-0 |
| ఎక్సుపెల్లర్ | స్టాకులేదు |
| పేంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి | 17-12-9 |
| ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు | |
| వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం | 220-0-0 |

### చక్కెర

| | |
|---|---|
| కాన్పూరు | 44-8-9 44-12-9 |

## కి॥ శే॥ నరసింహదేవర కాశేశ్వర్రావుగారు

ఆలమూరు, మే 29:—

డా॥ నరసింహదేవర కాశేశ్వర్రావుగారు మే 27 వ తేది స్వగ్రామమగు ఆలమూరులో హృద్రోగముచే ఆకస్మికముగా చనిపోయిరి. వీరివయస్సు 40 సంవత్సరములు. శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు వీరి సోదరులు. సోదరులతోపాటు సహకారోద్యమ పురోభివృద్ధికి పాటుబడెవారు. హోమియోపైద్యశాస్త్రమునందు ప్రావీణులు. అర్జవనాన్ మొదలగు హోమియోపైద్యగ్రంథములను ఆరింటిని తెలుగులో వ్రాసి ప్రకటించిరి. ఆలమూరు ల్యాండు మార్టేజీ బ్యాంకు స్థాపకులు. మదరాసు సెంటలులోన్యాండు మార్టేజీ బ్యాంకులో డైరెక్టరుగ నుండి లోనను, కార్యనిర్వాహకవర్గములోను సభ్యులుగాయుండిరి. వీరి గౌరవార్థము ఆలమూరులోను ల్యాండు మార్టేజీ బ్యాంకు, యూనియను రూరలు బ్యాంకు ఆనాడు మూసివేసిరి.

# యస్. యస్. యల్. సి. పరీక్ష

## ఆంధ్రజిల్లాల ఫలితాలు

మదరాసు, జూన్ 1:—

ఇటీవల జరిగిన యస్. యస్. యల్. సి. పరీక్షలలో ఈ దిగువ పేర్కొనబడిన జిల్లాల అభ్యర్థులు ఆంధ్రశిక్షణ విద్యాయంత్రశాలల తిరగమంతలో చేర అర్హులని ప్రకటించబడినది:—

3 7 9 12 13 14 17 25 29 30 32 33
37 40 41 53 56 58 66 101 102 118 126
127 130 131 133 134 137 139 141 143
144 146 151 155 161 162 164 169 171
172 174-B 188 189 192 195 204 209
210 211 219 233 234 235 240 249 262
266 272 274 285 286 305 306 309 310
312 314 318 319 322 326 330 338 370
367 375 378 379 384 385 390 410 411
417 418 424 426 440 441 446 453 459
463 464 470 475 492 494 499 502 507
510 518 528 531 532 533 546 550 551
559 570 575 597 601 603 608 630 637
649 650 653 654 656 667 677 684 696
697 700 711 719 725 733 737 739 778
760 761 762 763 783 797 811 814 829
834 843

2712 2720 2721 2728 2734 2735 2741
2744 2746 2747 2748 2750 2751 2752
2753 2755 2756 2757 2768 2770 2774
2775 2776 2777 2781 2782 2788 2789
2790 2792 2793 2808 2809 2812 2815
2823 2824 2826 2829 2830 2831 2832
2833 2834 2835 2836 2837 2840 2853
2853 2854 2866 2874 2877 2879
2880 2881 2883 2884 2888 2890
2891 2892 2893 2904 2905 2907
2909 2912 2915 2916 2917 2919
2921 2922 2923 2924 2925 2926 2927
2928 2929 2930 2932 2934 2938 2940
2942 2944 2945 2946 2947 2948 2950
2951 2952 2953 2954 2956 2958 2960
2961 2964 2965 2971 2972 2973 2974
2975 2976 2977 2978 2979 2980 2981
2982 2984 2985 2986 2987 2988 2989
2991 2992 2997 2998 3001 3002 3004
3005 3007 3008 3009 3010 3011 3014
3013 3014 3015 3019 3020 3021 3023
3024 3025 3028 3029 3030 3033 3038
3042 3044 3048 3049 3051 3055 3066
3067 3072 3075 3079 3080 3081 3082
3084 3085 3086 3094 3096 3097 3103
3104 3106 3107 3118 3111 3112 3117
3118 3122 3123 3124 3125 3126 3127
3128 3129 3130 3131 3132 3133 3135
3136 3137 3138 3139 3141 3142 3148
3144 3145 3148 3149 3151 3152
3157 3162 3165 3170 3171
3174 3175 3176 3177 3180 3183 3185
3186 3187 3190 3191 3192 3194 3195
3197 3199 3200 3201 3202 3203 3204
3208 3209 3212 3217 3219 3228 3230
3232 3236 3238 3242 3243 3244 3245
3247 3249 3250 3262 3264 3268 3272
3279 3281 3287 3289 3290 3292 3294
3296 3301 3305 3306 3310 3311 3312
3314 3315 3317 3319 3321 3323 3324
3325 3326 3330 3331 3333 3334 3336
3338 3339 3341 3342 3343 3344 3345
3347 3348 3349 3350 3352 3353 3354
3359 3360 3362 3363 3364 3367 3369
3372 3373 3374 3376 3379 3380 3382
3383 3384 3385 3386
3388 3389 3390 3391
3394 3396 3397 3398 3402 3403 3405
3408 3409 3412 3416 3417 3418 3420
3421 3422 3424 3426 3428 3429 3430
3432 3433 3434 3435 3436 3439 3441
3442 3443 3444 3447 3448 3449 3450
3451 3452 3453 3454 3455 3456 3457
3459 3460 3461 3462 3463 3465 3466
3469 3470 3471 3473 3475 3476 3477
3478 3482 3484 3485 3486 3487 3488
3489 3490 3491 3492 3493 3494 3497
3495 3499 3500 3501 3502 3503
3504 3506 3507 3508 3509 3510
3512 3517 3524 3530 3532 3534
3552 3553 3565 3565 3572 3573 3574
3576 3578 3580 3584 3587 3588 3590
3591 3600 3602 3604 3608 3609 3612
3616 3619 3627 3629 3634 3636 3644
3646 3651 3655 3663 3667 3671 3679
3685 3688 3689 3708 3709
3720 3721 3724 3727 3729
3736 3741 3744 3746 3749 3750 3751
3757 3760 3761 3763 3764 3765 3767
3768 3769 3773 3774 3775 3776 3777
3780 3782 3783 3784 3793 3795 3800
3802 3804 3805 3807 3808 3809 3810
3813 3817 3821 3822 3823 3824 3825
3827 3829 3830 3833 3834 3835 3836
3840 3842 3845 3846 3848 3852 3854
3860 3861 3862 3863 3866 3867 3869
3871 3872 3874 3884 3903 3910 3911
3913 3914 3915 3916 3919 3920 3924
3925 3926 3933 3934 3935 3937 3939
3941 3942 3944 3945 3946 3948 3949
3959 3971 3972 3973 3976 3978 3987
3992 3994 3997 4000 4003 4005 4010
4012 4013 4014 4015 4016 4017
4021 4023 4024 4027 4028 4029
4030 4031 4032 4033 4034
4035 4036 4038 4039
4043 4044 4045 4046 4048 4050 4051
4052 4053 4054 4055 4056 4058 4059
4060 4061 4062 4063 4064 4067
4067A 4069 4070 4071 4072 4073
4074 4075 4076 4077 4079 4080 4081
4082 4084 4085 4086 4087 4089 4091
4092 4093 4094 4095 4098 4100 4101
4104 4108 4109 4110 4112 4113 4115
4117 4120 4121 4124 4125 4126 4127
4128 4129 4130 4132 4133 4140 4141
4145 4148 4149 4151 4154 4155
4156 4158 4159 4163 4164
4166 4167 4168 4176 4178 4179
4181 4183 4185 4189 4190 4191 4192
4193 4194 4195 4196 4197 4198 4200
4201 4203 4204 4205 4206 4207 4209
4210 4213 4221 4222 4223 4225 4229
4231 4239 4240 4241 4242 4243 4248
4249 4251 4254 4255 4256 4258 4259
4260 4261 4262 4263 4264
4275 4276 4277 4281 4286 4287 4288
4289 4291 4292 4296 4298 4299 4300
4301 4303 4304 4306 4308 4309 4310
4311 4313 4314 4315 4316 4317 4318
4320 4325 4326 4327 4328 4329 4339
4334 4338 4340 4341 4342 4344 4345
4347 4348 4349 4351 4353 4354 4361
4363 4371 4372 4375 4376 4377 4378
4379 4380 4381 4383 4386 4387 4390
4391 4393 4394 4395 4396 4397 4399
4400 4401 4402 4403 4404 4405 4406
4410 4411 4412 4413 4414
4415 4416 4418 4419 4420
4421 4422 4423 4424 4425
4427 4431 4442 4443 4444 4448 4455
4457 4459 4460 4465 4466 4467 4473
4475 4477 4478 4479 4480 4481 4482
4483 4484 4485 4486 4488 4489 4491
4491 4506 4508 4513 4518 4533 4538
4541 4544 4546 4547 4552 4553 4555
4567 4568 4570 4578 4580 4582 4583
4587 4588 4589 4593 4595 4597 4599
4601 4603 4607 4609 4612 4613
4614 4620 4627 4629 4630 4631
4641 4648 4649 4651 4661 4662 4669
4673 4679 4690 4691 4692 4698 4699
4707 4714 4715 4716 4717 4719 4720
4721 4725 4726 4727 4728 4730 4731
4733 4742 4744 4746 4747 4748 4750
4752 4753 4755 4756 4758 4760
4761 4762 4763 4765 4767
4770 4771 4772 4773 4774
4777 4779 4780 4781 4782 4783 4785
4788 4790 4792 4794 4797 4799 4800
4801 4803 4804 4809 4810 4811 4812
4813 4814 4815 4816 4817 4819 4821
4824 4832 4843 4855 4856 4857 4858
4862 4863 4864 4865 4866
4867 4873 4880 4881 4887
4888 4889 4891 4893 4894
4896 4897 4898 4902 4908 4909
4919 4921 4922 4928 4930 4931
4933 4934 4936 4938 4939 4940
4945 4965 4966 4967 4968 4971 4978
4983 4984 4985 4986 4988 4989
4990 4991 4992 4994 4995 4996 4997
5002 5003 5007 5009 5013 5014 5016
5018 5019 5020 5021 5022 5023 5029
5031 5033 5035 5036 5039 5041 5042
5045 5046 5048 5049 5051 5056 5057
5058 5059 5060 5063 5066 5067 5068
5072 5077 5079 5080 5083 5084 5085
5088 5089 5091 5092 5093 5094 5095
5096 5097 5098 5099 5099 5099
5104 5107 5108 5109 5111 5113 5115
5116 5117 5119 5122 5125 5126 5127
5128 5129 5131 5131 5132 5133
5135 5136 5138 5139 5140 5141
5142 5145 5146 5148 5150
5161 5164 5170 5173 5174 5179
5180 5181 5182 5183 5184 5186 5187
5188 5189 5191 5193 5194 5195 5196
5197 5199 5200 5202 5203 5204 5205
5210 5221 5224 5234 5236 5238 5239
5241 5245 5246 5251 5256 5257 5258
5260 5264 5267 5269 5270 5271 5272
5273 5276 5280 5281 5282
5284 5286 5289 5291
5303 5308 5309 5311 5314 5317 5322
5325 5327 5329 5330 5332 5336 5337
5341 5343 5344 5348 5349 5351
5353 5357 5359 5360 5362 5363
5364 5365 5367 5368 5369 5370 5371
5375 5379 5380 5385 5386 5388 5391
5394 5397 5399 5400 5402 5403 5404
5405 5406 5407 5408 5409 5410 5411
5412 5413 5414 5415 5417 5418 5419
5421 5424 5425 5426 5427 5429 5432
5434 5436 5438 5440 5441 5442
5443 5444 5445 5446 5447 5448 5450
5453 5454 5456 5457 5461 5462
5463 5465 5466 5467 5468 5470 5471
5474 5475 5476 5477 5479 5480 5481
5483 5486 5487 5488 5493 5497 5499
5500 5501 5504 5505 5506
5508 5511 5512 5514-A 5515
5516 5517 5518 5520 5521 5522
5523 5528 5529 5530 5533 5537 5539
5542 5543 5544 5548 5550 5552 5554
5555 5556 5558 5559 5560 5563 5564
5565 5566 5567 5569 5570 5571 5573
5593 5596 5597 5598 5600 5601 5605
5609 5610 5611 5614 5625 5632 5648
5653 5654 5674 5682 5684 5690 5692
5693 5698 5700 5701 5705 5708 5713
5722 5725 5728 5734 5741 5746 5758
5754 5761 5765 5769 5779 5780
5781 5782 5786 5788 5789 5790 5806
5808 5820 5824 5827 5829 5831 5833
5836 5837 5839 5844 5846 5849 5852
5859 5870 5872 5874 5880 5881 5882
5885 5887 5889 5900 5901 5903 5904
5906 5907 5908 5909 5910 5911 5912
5915 5917 5920 5921 5922 5924 5926
5927 5933 5945 5949 5950 5951 5958
5958 5962 5967 5971 5977 5979
5980 5983 5986 5989 5993 5994 5996
5997 5998 6005 6008 6009 6011 6014
6015 6016 6018 6020 6022 6025 6026
6034 6035 6036 6058 6059 6060 6062
6063 6065 6069 6073 6075 6077 6082
6091 6093 6096 6098 6101 6102 6106
6109 6113 6115 6118 6121 6122 6124
6125 6128 6131 6132 6133 6141 6142
6143 6144 6145 6147 6153 6156 6157
6158 6160 6161 6162 6169 6171 6172
6175 6180 6183 6187 6190 6194 6201
6203 6204 6207 6208 6209 6216 6223
6237 6231 6237 6244 6250 6255
6258 6259 6261 6264 6267
6273 6275 6276 6277 6278 6279 6282
6282 6283 6285 6287 6290 6297 6290
6305 6306 6307 6319 6320 6321 6328
6321 6325 6327 6328 6333 6349 6350
6353 6356 6363 6374 6375 6378 6382
6395 6400 6402 6408 6414 6418
6424 6426 6427 6428 6432 6434
6436 6437 6439 6441 6453 6454
6459 6460 6462 6464 6466 6468
6469 9473 6479 6480 6482 6483
6484 6485 6486 6490 6491 6497
6498 6499 6506 6507 6510 6511
6512 6513 6516 6519 6521 6524
6525 6526 6527 6531 6534 6535
6536 6537 6539 6541 6543 6544
6545 6546 6547 6549 6551 6553
6554 6557 6559 6560 6564 6570
6573 6574 7575 6576
6577 6578 6584 6585 6586 6587
6588 6589 6590 6591 6592 6593
6594 6595 6596 6597 6600 6601
6602 6605 6606 6607 6608 6611
6612 6614 6622 6624 6627 6629
6631 6632 6636 6638 6639 6645
6647 6652 6653 6655 6658 6659
6661 6663 6666 6667 6670 6674
6675 6676 6678 6679 6680 6681
6682 6687 6690 6691 6692 6694
6695 6696 6697 6698 6699 6700
6703 6705 6707 6709 6725 6727
6736 6740 6743 6754 6755 6759
6770 6771 6773 6780 6784 6787
6790 6794 6796 6799 6800 6801
6802 6804 6806 6807 6814 6815
6816 6822 6829 6836 6844
6859 6869 6870 6871 6877 6879
6880 6882 6888 6892 6894 6895
6896 6897 6901 6902 6904 6905
6908 6914 6919 6923 6925 6928
6930 6931 6933 6935 6936 6939
6943 6944 6945 6947 6948 6953
6954 6956 6957 6960 6966 6968
6971 6975 6976 6979 6981 6982
6984 6985 6986 6990 6994
6995 6996 6997 9998 7000 7001
7002 7003 7005 7007 7008 7010
7011 7012 7013 7016 7018 7019
7020 7021 7024 7026 7028 7029
7031 7033 7034 7035 7037 7038
7042 7043 7045 7046 7047 7048
7051 7052 7055 7067 7076 7078
7079 7080 7082 7084 7086
7092 7093 7097 7099 7105
7106 7110 7111 7113 7115 7118
7120 7122 7128 7130 7131
7148 7150 7151 7157
7179 7183 7185 7186 7194 7195
7198 7199 7205 7216 7223 7227
7228 7237 7239 7244 7249
7251 7252 7253 7255
7264 7265 7268 7273
7277 7278 7282 7298 7301 7306
7310 7312 7313 7316 7321 7328
7329 7330 7331 7332 7342 7347
7352 7353 7354 7356 7359 7360
7365 7366 7368 7369 7370 7371
7372 7374 7375 7376 7377 7381
7382 7384 7385 7387 7388 7389
7391 7392 7393 7394 7395 7399
7419 7425 7433 7436 7444 7459
7462 9466 7468 7473 7478 7486
7487 7488 7489 7490 7491 7495
7496 7497 7498 7499 7500 7501
7506 7513 7514 7515 7516 7517
7521 7532 7540 7553 7557 7558
7559 7561 7565 7571 7574 7576
7580 7584 7585 7586 7588 7592
7593 7601 7607 7609 7613 7622

(మిగిలినవి రేపు ప్రచురింపబడును)

# బీహారులో మంత్రివర్గం

## త్వరలో ఏర్పడగలదని యూనసుగారి విశ్వాసం

పాట్నా, మే 31:—

ఈ నాళపాద్దున్న పాట్నాలో విలేఖరుల సభలో యూనసుగారు బీహారులో మంత్రివర్గమును ఏర్పరచుట - గురించి ఈ క్రింది ప్రకటనచేశారు.

శాసనసభలలో సభ్యులుగా వున్న వారిలో మిక్కిలి హెచ్చుమంది వారు సహాయం చేస్తామన్నారు. కాంగ్రెసువారుకూడా సహాయంచేస్తామన్నారు. మంత్రివర్గం యేర్పడేయడల రాష్ట్రంలో ప్రజలకందరికిన్నీ కూడా అన్ని సదుపాయాలను కలిగించడానికి మంత్రివర్గంవారు సర్వశక్తులను వినియోగిస్తారు. ప్రజలకందరికిన్నీ ఆహారపదార్థాలన్నిటిని పూర్తిగా సమకూర్చడం యిప్పుడు ముఖ్యతమమైన కర్తవ్యంగావుంది. ఈ విషయములో మంత్రివర్గంవారు సర్వశక్తులను వినియోగిస్తారు. ప్రజలకు మిక్కిలి లాభకరమైన కార్యక్రమమును నిర్ణయిస్తారు.

తాము కొన్ని అపూర్వములైన యేర్పాటులను చేయగోరుతున్నామనిన్ని అందువల్ల ప్రజల కందరికిన్నీ అత్యధికమైన లాభం కలగడమేకాకుండా చెరసాలలలో వున్న కాంగ్రెసువారికి కూడా మంత్రివర్గంమీద అధికమైన సద్భావం కలుగుతుందనిన్నీ యూనసుగారు చెప్పారు.

### బహుశా ఏడుగురు మంత్రులు

మంత్రివర్గంలో బహుశా యేడుగురు మంత్రులు వుంటారు. నెలజీతం ప్రధాన మంత్రికి 3500 రూపాయలన్నీ తక్కిన మంత్రులకు చెరి 3000 రూపాయలన్నీ యుండునని తెలియుచున్నది. ఇందు నిమిత్తం కాంగ్రెసు మంత్రివర్గంవారి అధికారంలో చేయబడిన జీతాల చట్టమును రద్దుచేస్తారు అని పాట్నాలో వెలువడుతున్న సెర్చిలైటు అనే దినపత్రిక ఒక సూచన చేసింది.

### యూనసుగారి విశ్వాసం

బీహారులో వెనుక ప్రధానమంత్రిగా పని చేసిన యూనసుగా రీమధ్య పాట్నానుంచి కాంచీవెళ్లారు. అక్కడ యూనసుగారు మిశ్రమ మంత్రివర్గాన్నిగురించి గవర్నరుతో సంభాషించారనిన్నీ, దీనినిగురించి గట్టిప్రయత్నంచేసి మంత్రులుగా వుండడానికి అంగీకరించినవారి పేర్లను తనకు తెలుపవలసిందిగవర్నరు యూనసుగారిని కోరాడనిన్నీ యిప్పుడు తెలిసింది. యూనసుగా రీ మధ్య హడావిడిగా బీహారు ఉత్తరభాగంలోవున్న ముజఫరుపూరు మొదలైన పట్టణాలకు వెళ్ళారు వీరు నిన్న సాయంకాలమే మళ్లీ పాట్నా వచ్చారు. ఈ విషయమునుగురించి యూనసుగారు ఆ పట్టణాలలోవున్న అసెంబ్లీ సభ్యులతో మాట్లాడారని తెలిసింది. యూనసుగారు బీహారులో ఒక మిశ్రమ మంత్రివర్గమును యేర్పరుప గలరు తారన్న నమ్మకం యిప్పుడు తమకు చాలా అధికమైందని పాట్నాలో కొందరు రాజకీయ నాయకులు చెప్పారు.

### ముస్లిములీగు అధ్యక్షుని ప్రకటన

రాష్ట్రీయ ముస్లింలీగు అధ్యక్షుడైన ఖాను బహదరు ఎస్. ఎం. ఇస్మయిలుగారు కౌన్సిలులో ప్రతికూలపక్షనాయకుడుగా కూడా వున్నాడు. బీహారు శాసనసభలలో ముస్లిము సభ్యుల సంఖ్య మిక్కిలి హెచ్చుగావుంది. గనుక ముస్లిం లీగుపార్టీ వారితో ఆలోచించకుండా యెవరైనా మంత్రివర్గమును యేర్పరచే యడల ముస్లిములీగువారు దానిని ప్రతిఘటిస్తారు. అని యిస్మయిలుగా రీమధ్య ఒక ప్రకటన చేశారు.

కాని యూనసుగా రేర్పరచదలచిన మంత్రివర్గమునకు ముస్లిమువుంత్రివర్గం అని పేరు పెట్టకుండావుంటే తాము యూనసుగారికి సర్వవిధములా సహాయం చేస్తామని ముస్లిం లీగుపార్టీ సభ్యులలో చాలామంది కూడా యూనసుగారికి వాగ్దానంచేశారని తెలిసింది.

### రాకపోకలు

మద్రాసు, జూన్ 1:—

సర్ హోమిమోడీగారు బొంబాయినుండి నిన్న రాత్రి మద్రాసుకు వచ్చిరి.

శ్రీ ఎన్. ముజుందారుగారు బొంబాయినుండి మద్రాసుకు నిన్నవచ్చి అదేరాత్రి క్యాలికట్టుకు వెళ్లిరి.

కారాగృహముల ఇన్‌స్పెక్టరు జనరలు లెఫ్‌టినెంటు కర్నలు జి. యస్. గిల్ గారు నిన్నరాత్రి కొచ్చినుకు వెళ్లిరి.

లెఫ్‌టినెంటు కర్నలు ఏ. జే. ప్లాట్సుగారు ఎలెక్ట్రికలు చీఫ్ ఇంజనీరు, డాక్టరు పి. వి. చెరియన్ గార్లు నిన్న రాత్రి ఊటక మండలమునకు వెళ్లిరి.

మదరాసు నగరములో బియ్యము తగినన్ని లేనందున, త్వరగ బైళ్లపై పంపవలసినదిగా సివిలు సప్లయిసు కమిషనరు స్కాటు బ్రౌనుగారు తంజావూరు, సెల్లూరు, తాడేపల్లిగూడెము లందున్న ధాన్యము కొనుగోలు వుద్యోగులకు నిన్న తంతివార్తలు పంపిరని తెలియుచున్నది.


బహిష్టు—వీరణంవల్లనైనా, నెలలుతరలకి (రిజిస్టరు) గ్యారంటీగా, పనిచేయుచూ, యిబ్బందిలేకుండా ఋతుస్రావమును చేయుచున్నను. వంతెదనిరోధనికికూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge, Calcutta Stockists:-HARRY & SON, 93, China Bazar Road, Madras.

రూ. 1,000 లు పందెం
అద్భుతమైన పరిశోధన
మాజిక్ ఉంగరం
మాజిక్, కనికట్టువిద్యమూలంగా తయారు చేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం కుండి కాపాడుతుంది. దుష్టగ్రహాలేమి పని చేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించగలుగుతారు. జేయేల ఈ ఉంగరం మీకు అంగరక్షకు. వెల రు 1-15-0 లు పోస్టేజి కేరు గుణంలేదని ఋజువు చేస్తే వెల వాపసు. 2 (2-80)
SHRI RATNAGIRI SWAMI,
P.B. No.282, (A.P.M.) LAHORE










వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

మన ఆంధ్రు తెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావుననే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేక భాషలెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివిననే భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాతికోలైండు రు 6/- నుండే పంపి రైలుస్టీమన్ తెలుపువారికి ఖర్చులుభరించి పుస్తకమంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

పాత్రుడుగారి బాలసంజీవిని
లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.
డాక్టరు పిల్లాపావయ్యపాత్రుడు & బ్రదర్,
నం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?



ఏడుదినములలో యౌవన వీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీ కాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.
పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము గలిగినట్లు తెలియును. ఏడవ దినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.
ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులపేరు "రేజూకిట్".
ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.
పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీనిని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "మా "రేజూకిట్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు కేపెదము అని గ్యారంటీ యిచ్చెదము.
ఏడురోజుల మందువెల రూ. 5/- తపాలచార్జి రు 0-10-0 ప్రత్యేకం.
సూచన:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.
Address: 4 (2-79)
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI

కాగితపు పడవలు యుద్ధనౌకలు



మనము అటలాడుకొనుచున్న చిన్నతనపు దినములలో కాగితములతో పడవలుచేసి చెరువులో వదలుచుండేవారము. అది మీకు జ్ఞప్తియున్నదా? ఈ నాడును భారతీయ నౌకాశ్రయములలోని కర్మాగారములందు, నౌకలలోని కొన్ని భాగములను చేయుటకు కాగితమునే వాడుచున్నారు; కాని అవి యుద్ధనౌకలు; వాటికి సప్తసముద్రములే తటాకములు.

ఇండియా దేశములో కాగితము అత్యంతము తగ్గిపోవుచున్నది. కొంతకాలము మనకు కాగితము ఏ మాత్రము చిక్కకనే పోగలగినంత పరిస్థితి ఏర్పడవచ్చును. కాని యుద్ధ పరికరములలో కాగితమొక ప్రధాన సామగ్రి. పరిపాలనా నిర్వహణమునకు కాగితము ముఖ్యమగు సామగ్రి.

ఈ యుద్ధమునందు మిక్కిలి శీఘ్రముగా విజయమునొంది సాధారణమగు జీవిత పరిస్థితికి రానభిలషించు మనము, మన విద్యుక్త ధర్మమును నిర్వహించవలెను. ప్రస్తుతము ఏర్పడిన కాగితపు కరువు నిజమని గుర్తించి మన నిత్యజీవితములోను, మన వ్యవహారములలోను ఎంతవఱకు కాగితము వాడుట తగ్గింపవీలగునో అంతవఱకు తగ్గింపవలెను. అట్లుచేసినచో కాగితపు యంత్రములు నేడు ఎదుర్కొన్న ఈ మహాసమస్యను పరిష్కరించుటలో మనము ఎంతో సహాయము చేసినవారమగుచున్నాము.

ఇంతవఱకు ప్రభుత్వమువారు నిర్వర్తించినది ఏమనగా

1. గడచిన ఆఱుమాసములలో ప్రమత్యము సివిల్ డిపార్టుమెంటు అవసరములలో 5,000ల టన్నులు లభువుగల కాగితమునుతగ్గించినది.
2. అంతేకాకుండా ప్రాంతకాగితముల సరఫరా 100కి 60వంతునను, అద్దుకాగితముల సరఫరా 100కి 33వంతునను తగ్గించినది.
3. ఎక్కువ కాగితమును ఉత్పత్తి చేయుటకు అవకాశము కల్పించుటకుగా, విదేశాలందు కావలసిన కాగితములోని అక్షరములను తొలవటకు తగ్గించినది.

మనము ఏవిధంగా చేయవలసినది ఏమనగా...

1. ఉత్తరములు తక్కువగ వ్రాయవలెను; పదములమీద మిరమైన కాగితపు ముక్కలను అంటింపవలెను.
2. అంగళ్ళలో సరకులు కొనునప్పుడు, కాగితములలో వానినిచుట్టి యివ్వరాదోయినను ఆ వస్తువులను పరిగ్రహింపవలెను.
3. వ్యాపారములో మనము వాడెడు బిల్లులు, పారములు మొదలగు కాగితముల పరిమాణమును తగ్గింపవలెను. ఈ కాగితముల రెండు ప్రక్కలను వ్రాయవలెను.

C. P. U. 197TG.


Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madra